18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

సోమవారం | 17 ఫిబ్రవరి 2025 | పేజీలు 12

## నేడు రాయదుర్గంలో
# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

అనంతపురము మేజర్ న్యూస్:

నేడు రాయదుర్గంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గానికి సంబంధించి రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్ లో ఉన్న శ్రీ సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో 17న ఉదయం 9 గంటల నుంచి ప్రజా



సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, అన్ని శాఖల జిల్లా

02

**మోసం.. మోసం.. మోసం ఆయన నైజం. ఎక్కడ పనిచేసినా అక్కడున్న వారిని నమ్మిస్తూ ఎదగడమే ఆయన నైజం. అవసరమైతే వక్ర, అక్రమ పనులకు సొసైటీలో గౌరవంగా బతికే ప్రముఖుల పేర్లను కూడా వాడేస్తాడు. వారంతా మా వారే నేను ఏమి చెబితే అదే అన్నట్లుగా అందరినీ నమ్మిస్తాడు. తిరకాసు పనులతో ఆయనకున్న ఆ పేరును కాస్త నకిల్ గా నామకరణంతో ముద్ర వేసుకున్నాడు. ఏమిటి ఇదంతా అని ఆలోచిస్తున్నారా? అనంతనగర కేంద్రంలో చిన్నారుల ఫ్యాషన్ షో అంటూ ఓ నిర్వాహకుడి మోసాలు!!. మేము ఆయనకు పెట్టిన ముద్దు పేరు నకిల్.**

# మాటతప్పిన నకిల్!!

- ఫ్యాషన్ షో పేరుతో స్పాన్సర్స్ నుండి భారీ వసూళ్లు
- వెంటాడుతున్న రుణ బాధితులు
- అజ్ఞాతంలోకి చిన్నారుల ఫ్యాషన్ షో నిర్వాహకుడు
- ఆ నకిల్‌కు మాకు సంబంధం లేదన్న హార్మోని రవి
- బాధితులు నేరుగా పోలీసులను ఆశ్రయించనున్న వైనం






అనంతపురం, మేజర్ న్యూస్:

నగరం అంతా ఫ్లెక్సీలు వేసి హంగామా చేసి ఆ కార్యక్రమాన్ని ఓ రేంజ్ లో జరుపుతామంటూ స్పాన్సర్స్ నుండి భారీగా డబ్బులు వసూలు చేశారు. ఆ వసూలు చేసిన డబ్బుల్లో 5% ప్రభుత్వ అనుమతులు లేని ఆ ఫ్యాషన్ షోలో విజేతలుగా నిలిచే చిన్నారులకు బహుమతులు ప్రదానం అంటూ ఆశ చూపాడు.

**ఫ్యాషన్ షోపై ప్రచురించిన కథనాల ఎఫెక్ట్!!**

అంతా బాగుంది.. అయితే 'మేజర్ న్యూస్' ఆ ఫ్యాషన్ షోపై ప్రచురించిన కథనాల ఎఫెక్ట్ పలు శాఖల అధికారులు ఆ వైపుగా దృష్టి పెట్టడంతో అ షో కాస్త అట్టర్ ఫ్లాప్ అయింది. దీంతో ఆ నిర్వాహకుడికి ఏమి చేయాలో అర్థం కాక షో ఓ 15 రోజుల తర్వాత మళ్లీ ఉంటుందని అందర్నీ నమ్మించాడు. ఆ షో కోసమే కొన్ని బహుమతులు తెచ్చినట్లు షో జరపనందుకు తాను చింతిస్తున్నట్లుగా షార్ట్‌వీడియో చేసి ఆ వీడియోను సోషల్ మీడియాలో పెట్టి మరీ చూపించాడు. అప్పటివరకు నకిల్ వేషాలు అందరూ నమ్మారు. అయితే ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుగా మాట తప్పాడు నకిల్. ఫ్యాషన్ షో పేరుతో స్పాన్సర్స్ నుండి

03

# మీ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోండి..

## ఎమ్మెల్యే పల్లె సింధూర



పుట్టపర్తి మేజర్ న్యూస్:

జీవితంలో ప్రతి మనిషి ఉద్యోగం పొందడమనేది ఒక గొప్ప అనుభూతిగా మిగిలిపోతుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం లోని జగ రాజుపల్లి మంగళకర డిగ్రీ కళాశాలలో ఆదివారం పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల సౌజన్యంతో ఎమ్మెల్యే పల్లె సింధూర ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. జాబ్ మేళాకు ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, డిఎస్పి విజయ్ కుమార్ హాజరయ్యారు. జాబ్ మేళాకు 1600 మందికి పైగా నిరుద్యోగ అభ్యర్థులు హాజరయ్యారు. సుమారు 60 కంపెనీల ప్రతినిధులు హాజరై అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి చదవడం ఎంత ముఖ్యమో జీవితంలో ఉద్యోగం పొందడం కూడా అంతే ముఖ్యం అన్నారు. ప్రతి మనిషి ఉద్యోగం పొందడం జీవితంలో

02

**ఉమ్మడి రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి "పశుగ్రాస" విత్తన ఉత్పత్తి క్షేత్రంగా రెడ్డిపల్లిలో ఒకే ఒక్క మేలు జాతి పశుగ్రాసాన్ని అందిస్తూ రైతన్నల చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని రెడ్డిపల్లి పశుగ్రాస విత్తన ఉత్పత్తి క్షేత్రం నందు దాదాపు 120 ఎకరాలలో గింజలు, కనుపులలో మేలైన జాతి పశుగ్రాసాన్ని అందించడంలో, ఆ క్షేత్రాన్ని లాభసాటిగా నడిపిస్తూ రైతుల మరింత చెరువు దిశగా అడుగులు వేస్తున్నారు.**

## ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు
# ఒకే ఒక్క క్షేత్రం



రెడ్డిపల్లి పశుగ్రాస క్షేత్రం సహాయ సంచాలకులు డాక్టర్ సుబ్రమణ్యం

- మేలు జాతి పశు గ్రాసానికి.. కేరాఫ్ రెడ్డిపల్లి పశుగ్రాస క్షేత్రం
- అత్యాధునిక పద్ధతుల్లో విత్తన ఉత్పత్తి
- ఆటుపోట్లను అధిగమిస్తూ రైతన్నకు సేవలందిస్తున్న సహాయ సంచాలకులు



బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్:

ఆ క్షేత్రం సహాయ సంచాలకులు డాక్టర్ సుబ్రమణ్యం. ఆ క్షేత్రం నందు కనుపులు (పుల్ల) జాతి రకాలైన సూపర్ నేపియర్, ఆస్ట్రేలియాన్ రెడ్ నేపియర్, హిరామణి, 4జి బుల్లెట్ నేపియర్, స్మార్ట్ నేపిరియర్ ఈ ఐదు జాతి రకాలను పశుగ్రాస క్షేత్రం నందు రైతులకు పశుగ్రాస విషయంలో ఎక్కువ దిగుబడి మేత నిస్తూ, పాల ఉత్పత్తికి దోహద పడుతూ అనువైన రకాలను అందుబాటులో తెచ్చారు. సేంద్రియ ఎరువుల పద్ధతుల్లో వాడితే ఈ పుల్ల జాతి రకాలు మరింత దిగుబడినిస్తూ విప్లవాత్మకమైన మార్పులను తెస్తూ పాడి పరిశ్రమ రైతుకు బాసటగా నిలుస్తున్నాయి. గింజ జాతి రకాల ముఖ్యంగా గింజ జాతి రకాలలో సిఎస్వి 33, దశరథ గడ్డి ఈ రెండు రకాలు గింజల ద్వారా సాగు చేసుకోవచ్చు. దశరథ గడ్డికి సంబంధించిన ప్రోటీన్ 24శాతం ఉంటుందని, పశువులకు అందించే గడ్డి తో పాటు దశరత గడ్డిని కూడా కాస్త అందిస్తే పశు బలిష్టంగా తినడమే కాకుండా,

03



# త్రయంబకేశ్వరాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీత..

**ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన త్రయంబకేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు..**

**ఆ పరమేశ్వరుని కృప ఏపీ ప్రజలపై ఉండాలని ఆకాంక్ష..**

**రామగిరి మేజర్ న్యూస్:** దేశంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం త్రయంబకేశ్వర క్షేత్రాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సందర్శించారు. మహారాష్ట్రలోని నాసిక్ సమీపంలోని త్రయంబకేశ్వర్‌లో ఉన్న ఈ ఆలయం.. పన్నెండు జ్యోతిర్లింగాలలో ఒకటిగా ఉంది. ఈ క్షేత్రాన్ని ఎమ్మెల్యే సునీత తన కుటుంబ సభ్యులతో కలసి సందర్శించారు. అక్కడ శివునికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వెనుక ఉన్న బ్రహ్మగిరి పర్వతం నుండి ప్రవహించే పవిత్ర నది గోదావరి జన్మస్థానాన్ని శనివారం రోజు ఆమె దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ స్వామి వారి దర్శనం తర్వాత ఎంతో మానసిక ప్రశాంతత ఏర్పడిందన్నారు. ఆ పరమశివుని కృప ఏపీ ప్రజలపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు. జ్యోతిర్లింగాలలో ఒకటైన ఈ క్షేత్రాన్ని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ మన సంస్కృతి, ఆ కాలంలో శిల్పుల నైపుణ్యత వంటివి ఎన్నో కనిపిస్తాయన్నారు.

# అక్రమంగా కర్ణాటకకు ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఇసుకాసురులను హెచ్చరించిన రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ**



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని అక్రమంగా ఇసుకను టిప్పర్ల ద్వారా కర్ణాటక కు తరలించే అక్రమార్కులపై కఠిన చర్యలు తప్పవని రాయదుర్గం గ్రామీణ సీఐ కే.వెంకటరమణ హెచ్చరించారు. ఆదివారం హీరేహాళ్ పోలీస్ స్టేషన్లో ఇసుకాసురులను పిలిపించి వారికి పలు అంశాలపై చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తో కలిసి గ్రామీణ సీఐ వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుకను కేవలం అవసరాల నిమిత్తం తప్ప, అక్రమంగా తరలించే దానికి కాదని అటువంటి, అక్రమార్కులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా ట్రాక్టర్లకు లైసెన్సు, ఇన్సూరెన్స్, అతివేగం వంటి వి ట్రాక్టర్ల యజమానులు పరిగనలోకి తీసుకోవాలని వారికి సూచించారు. మండల వ్యాప్తంగా అవసరాలు నిమిత్తం మినహాయించి, ఏ ఒక్క ఇసుక డంపింగ్ కానీ , కర్ణాటక కు తరలించే ప్రయత్నం కానీ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకుంటామని, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి జిల్లా బహిష్కరణ కూడా చేసేకి సిద్ధంగా ఉన్నట్లు ఇసుకాసురులను సీఐ హెచ్చరించారు. కార్యక్రమంలో ఏ ఎస్ ఐ రామ్మోహన్, హెడ్ కానిస్టేబుల్ కే. శ్రీనివాసులు, పీసీ లు అశోక్ రెడ్డి, నగేష్, నాగరాజు, మల్లికార్జున, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘంలో సభ్యులుగా చేరడానికి ప్రత్యేక డ్రైవ్

**రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోండి : సంఘాల రిజిస్ట్రార్ బాలాజీ**



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలం కేంద్రంలో రైతులు సహకార సంఘంలో సభ్యులుగా చేరడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సంఘాల రిజిస్ట్రార్ బాలాజీ, ఇన్చార్జి సీఈఓ రామాంజనేయులు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ 2025 సంవత్సరమును భారత ప్రభుత్వం అంతర్జాతీయ సహకార సంవత్సరముగా ప్రకటించడం మనకు అందరికీ తెలిసినదే ఈ సందర్భంగా సహకార సంఘములో సభ్యులకు ప్రవేశం కల్పించడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించవలసినదిగా సహకార సంఘముల రిజిస్ట్రార్ వారు ఆదేశించడం జరిగినది. కనుక సంఘ పరిధిలో నివసిస్తూ భూమి కలిగిన చిన్న తరహా మధ్యతరహా లేదా ఎవరైనా రైతులు సంఘములో సభ్యులుగా చేరదలుచుకున్నచో వారి యొక్క ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం మొదలైన వాటితో 330 రూపాయలు చెల్లించి సభ్యులుగా చేరవచ్చునని సంఘపు పర్సన్ ఇన్ చార్జ్ బాలాజి మరియు ఇన్చార్జి సీఈఓ వై రామాంజినేయులు తెలిపారు. ఈ అవకాశం ఈ నెల అనగా ఫిబ్రవరి 17 నుండి 28వ తారీకు వరకు ఉన్నది. ఈ అవకాశం వినియోగించు కోవాల్సిందిగా కూడేరు మండల పరిధిలో రైతులకు తెలియజేస్తూ సభ్యులు గా చేరదలుచుకున్న వారు ఈ క్రింది నెంబర్ కు రామాంజినేయులు ఫోన్ నెంబర్ 7396888825కు సంప్రదించ వలసిందిగా కోరారు.

## భక్తిశ్రద్ధలతో మైలారలింగేశ్వర విగ్రహ ప్రతిష్ట



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీవాసులు ఆరాధ్య దైవంగా కొలువబడుతున్న శ్రీ ఏకు కోటి మైలార లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. నూతన ఆలయ ప్రారంభంతోపాటు విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ప్రధాన అర్చకులు విఠలాచారి బృందం ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. వగ్గప్ప, గుద్ద మల్లయ్యలు దైవ నృత్యా లతో భక్తులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులకు వడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ దైవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు. మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

## ఘనంగా ముగిసిన బుదిగుమ్మ శ్రీ హనుమంతరాయ స్వామి తిరునాళ్లు

**అధిక సంఖ్యలో మొక్కులు తీర్చుకున్న భక్తులు**

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బూదిగుమ్మలో శ్రీ హనుమంతరాయ స్వామి తిరునాళ్లలో భాగంగా శ్రీ క్రోధినామ సంవత్సరం మాఘ చవితి ఆదివారం శ్రీ హనుమంతరాయ స్వామి మూడు రోజుల తిరునాళ్ల ఘనంగా ముగిసాయి కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం ప్రాతః కాల పూజ, శ్రీవారికి అభిషేకములు దర్శనము, నివేదన తీర్థ ప్రసాదలు వినియోగించారు ఉదయం నుంచే పెన్నా నదిలో భక్తులు మంగళ స్నానాదులు చేసి అశ్వర్థ నారాయణ కట్ట దర్శనం చేసుకుని అనంతరం శ్రీ హనుమంతరాయ స్వామి దర్శనం చేసుకున్నారు. వచ్చిన భక్తులకు రాళ్లపల్లి మనోజ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాళ్లపల్లి అనంతయ్య సిస్టాన్ గ్రూప్ చైర్మన్ వారిచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని భక్తులు దర్శనం చేసుకున్న అనంతరం ఆలయ ప్రణాంగంలో ఏర్పాటు చేసిన గాజుల



అంగళ్ల,చెరుకు అంగళ్ల తినుబండరాల దుకాణాల్లో భక్తులు కొనుగోళ్లతో ఆలయ ప్రణంగమంతా కిటకిటలాడింది. ఈ తిరునాళ్లలో చుట్టుపక్క గ్రామాల నుంచికాక కర్ణాటక రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి తొమ్మిది గంటలకు రామసాగరం గ్రామంలో పౌరాణిక నాటక ప్రదర్శన ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలు పూజారి జ్ఞానేశ్వర్, కార్యనిర్వాహణాధికారి అక్కిరెడ్డి, ధర్మకర్తలు ఎర్రి స్వామి, శివశంకరయ్య, సలహాదారుడు మురళీకృష్ణ, పూజారి వాసుదేవరావు, భక్తులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివ, ఏఎస్ఐలు రాందాస్, పోలీసులచే గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నేడు రాయదుర్గంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

▸ మొదటి పేజీ తరువాయి

అధికారులు పాల్గొంటారని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. రాయదుర్గం నియోజకవర్గ ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంతకుముందు రాయదుర్గం ఏపిడి, డ్వామా కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రకటించగా, ప్రజల సౌకర్యార్థం పిజిఆర్ఎస్ కార్యక్రమం రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్ లో ఉన్న శ్రీ సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వెన్యూ మార్పును ప్రజలు గమనించాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఇక్కడ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించడం లేదని తెలిపారు.

## శ్రీ నెట్టికంటి దేవాలయంలో టెండరు వాయిదా

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానము నందు టెండరు ఐటమ్ నెంబరు 1నుండి 12నంబర్ గల తలనీలాలు ప్రోగు చేసుకొను లైసెన్స్ హక్కు, బియ్యము బేడలు, బెల్లము, కొబ్బరి వగైరా సేకరించుకొను లైసెన్స్ హక్కు, ఆలయ పరిసర ప్రాంతములలో చాపలు(మ్యాట్స్) మరియు బెడ్ షీట్స్ అద్దెకిచ్చు లైసెన్స్ హక్కు, పాదరక్షలు భద్రపరచి నిర్ణీత రుసుము వసూలు చేసుకొను లైసెన్స్ హక్కు, కళ్యాణకట్ట మరియు వసతి గదులు వద్ద భక్తులకు వేడినీరు అమ్ముకొను లైసెన్స్ హక్కు, మరుగు దొడ్ల నిర్వహణ చేయుచూ, నిర్ణీత రుసుము వసూలు చేసుకొను లైసెన్స్ హక్కు 50'ఇ50' అడుగుల ఖాళీ స్థలములో క్యాంటీన్ నిర్వహించుకొనుట, కమీషన్ పద్ధతిలో అదనపు ప్రసాదములు తయారు చేయుట, అన్నప్రసాదము మరియు ప్రసాదముల తయారీకు అవసరమగు కూరగాయలు సరఫరా, ఎ.సి.లు మరియు గీజర్స్ ఎ.ఎమ్.సి చేయుట, సి.సి. కెమెరాలు ఎ.ఎమ్.సి. చేయుట, వజ్రకరూరు గ్రామం నందు సర్వే 122, ఎ.27 : 62 సెంట్లు భూమిని కౌలుకు ఇచ్చుట వీటికి తేది 18.02.2025 నండి 19.02.2025 దినములలో నిర్వహించవలసిన టెండర్లు అనివార్య కారణముల వలన వాయిదా వేయబడిందని, అలాగే వరుస నెం.13 నందు బళ్లారి బుక్కసాగరం గ్రామంలో సర్వేనెంబర్ 65 ఎ.2:99 సెంట్లు భూమిని కౌలుకు ఇచ్చుట ఐటెమునకు యాదావిధిగా తేది 20.02.2025న బుక్కసాగరము గ్రామం నందు బహిరంగ వేలము మాత్రము నిర్వహించబడును. సదరు వాయిదా పడిన టెండరు విషయమును తమ మీడియా ద్వారా తెలియ జేయవలసినదిగా శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఏఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రం సమీపంలోని నార్పల క్రాసులో ఓ షాపు వద్ద శివానంద అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు నార్పల ఎస్ఐ సాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివానంద కుటుంబ సమస్యతో చాలా కలత చెంది వున్నారని ఆయన మృతికి గల పూర్తి కారణాలు దర్యాప్తులో తెలియాల్సి వుందని తెలిపారు. అయితే ఇది హత్యానా లేక ఆత్మహత్యనా అనే కోణంలో కూడా విచారణ చేపడుతున్నామని తెలియజేశారు. హత్య జరిగినట్లు ఎటువంటి ఆనవాలు కనిపించడం లేదని తెలియజేశారు. శివానంద మృతదేహాని పోస్టుమార్టం కోసం అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించామని తెలిపారు. పీఎం రిపోర్ట్ ఆధారంగా కూడా దర్యాప్తు చేపడతామని తెలియజేశారు. నార్పల మండలంలో శాంతి భద్రతకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని ఆయన తెలియజేశారు.

## మీ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోండి..

▸ మొదటి పేజీ తరువాయి

మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. ఎన్నికల ప్రచారంలో తాను నియోజకవర్గ నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏటా మెగా జాబ్ మేళా నిర్వహించి వివిధ కంపెనీల్లో ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతిభావంతులకు ఉద్యోగాలు కల్పించేందుకు సుమారు 60 కంపెనీలు ముందుకు వచ్చాయని ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉద్యోగం పొంది తమ కలలను సాకారం చేసుకోవాలని కోరారు. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ తాను సామాన్య కుటుంబం నుంచి ఆర్డీఓ స్థాయికి వచ్చానంటే ప్రధాన కారణం చదివే అన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి మంచి ఉద్యోగాన్ని పొందడం జీవిత ఆశయం అన్నారు. డీఎస్పీ విజయ్ కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగం జీవితంలో బంగారు భవిష్యత్తును ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి అవకాశాలను సద్వినియం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.

## కూడేరు మండలానికి నూతన తహశీల్దార్గా బి వినూత్న



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో చాలాకాలంగా తహశీల్దార్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం మండలానికి నూతన తహసీల్దారుగా ఐఏఎస్ ఆఫీసర్ బి వినూత్న ను నియమించడం జరిగింది. సోమవారం తహసీల్దారుగా వినూత్న బాధ్యతలు చేపట్టనున్నారు. బి. వినుత్న, ఐఏఎస్ ఒక సత్ఫూర్తిదాయకమైన అమృత విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని బెంగళూరులో చదివిన వినుత్న ప్రస్తుతం అనంతపురంలో ట్రైని కలెక్టర్గా పనిచేస్తున్నారు. 2016లో అమృత విశ్వ విద్యాలయంలో మెకానికల్ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన తర్వాత, ఆమె ఎన్నో సవాళ్లను ఎదుర్కొని 2022లో యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ పరీక్షలో విజయం సాధించారు. ఆమె తన స్ఫూర్తిదాయకమైన ప్రసంగంలో పట్టుదల, తప్పుల నుండి నేర్చుకోవడం, బలమైన మనోభావం, నిష్కామ కర్మ గురించి మాట్లాడారు. వినుత్న ఒక సాధారణ విద్యార్థి నుండి ఐఏఎస్ అధికారిణిగా ఎదిగిన ప్రయాణం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఆమె తన విజయానికి కారణం పట్టుదల, నిరంతర అభ్యాసం, సానుకూల దృక్పథం అని చెప్పారు.

## అడవికి నిప్పు పెట్టిన ఆకతాయిలు

**పంట చేనుతో పాటు ద్విచక్ర వాహనం దగ్ధం .రెండు లక్షల ఆస్తి నష్టం**



కుందుర్పి, మేజర్ న్యూస్ : అటవీ ప్రాంతంలో కొండకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. ఆ నిప్పు కాస్త అడవి చుట్టుముట్టున్న పంట పొలాల్లోకి చేరింది. పంట పొలంతో పాటు అందులోని వ్యవసా య పరికరాలు, ద్విచక్ర వాహనాలు దగ్ధమైన సంఘ టన ఆదివారం కుందుర్పి మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని కొలిమిపాళ్యం గ్రామంలో అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. ఆ మంట కాస్త పక్కనే మారుతి, సంజీవప్ప పొలాలలోకి అంటుకుంది. రెండో ఎకరాల మొక్కజొన్నతో పాటు పొలంలో ఉన్న వ్యవసాయ పరికరాలు అయినా డ్రిప్పు స్ప్రింకలర్లు పూర్తిగా కాలిపోయాయి. పొలంలో ఉన్న ద్విచక్ర వాహనం కూడా పూర్తిగా కాలిపోవడంతో దాదాపు రెండు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగింది. దీంతో రైతులకు ఇవ్వమంటున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ఆకతాయిలు చేష్టలకు చెక్ పెట్టేలా వ్యవహరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# హనుమంతుడి సేవలో జనసేన విశ్వనాథ్..

## అనంతపురం నుండి ముచ్చుకోట వరకు వానరులకు టన్ను అరటి పండ్లు అందజేత...

### నీటి తొట్టెలు ఏర్పాటు.. గాయపడిన వానరులకు వైద్య చికిత్సలు




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్యాత్మిక చిత్తశుద్ధిని అందిపుచ్చుకున్న జనసేన నగర కార్యదర్శి విశ్వనాథ్ ( స్వామి) విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం విధితమే. త్వరలో జరగనున్న హనుమాన్ జయంతిని పురస్కరించుకుని అనంతపురం నగరం నుండి తాడిపత్రి వద్దనున్న ముచ్చుకోట వరకు దారి పొడవునా ఉన్న వానరుల ఆకలి తీర్చే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఆదివారం ప్రత్యేకంగా ఒక ఆటో ఏర్పాటు చేసుకొని టన్ను అరటిపండ్లు, వాటర్ బాటిల్లు, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. అదేవిధంగా వానర సమూహాలు అధికంగా ఉన్నచోట నీటి తొట్టెలను ఏర్పాటు చేసి, పశు వైద్యుని ద్వారా గాయపడ్డ వానరులకు వైద్య చికిత్సలు అందజేశారు. వానరలను ఆంజనేయ స్వామి ప్రతిరూపంగా మనం ఆరాధిస్తామని.. ఏ ఒక్క వానరం కూడా ఆకలితో అలమటించకూడదన్న సంకల్పంతో తాను ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానన్నారు. ఇలాంటి కార్యక్రమాలను మునుముందు మరిన్ని కొనసాగిస్తానని.. తమ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గోమాత, వానర సంరక్షణతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు పెద్దపీట వేయడం ద్వారా సనాతన ధర్మ పరిరక్షణకు జన సైనికులుగా నడుం బిగిస్తామని విశ్వనాథ్ పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో మల్లికార్జున, సాయి తదితరులు పాల్గొన్నారు.

# 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను కోరిన ఉద్యోగులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. 104 ఉద్యోగులు సిబ్బంది అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు లక్ష్మణ్ గౌడ్, సాదిక్, సిల్వా కృష్ణ, మారుతీ, చిరంజీవి,, రాము, దిలీప్ కుమార్, నటరాజు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా శ్రీకృష్ణదేవరాయల 555 వ జయంతి వేడుకలు...

### రాయలసీమ బలిజ మహా సంఘం యువజన అధ్యక్షులు తొండపునాటి రమేష్ రాయల్ ఆధ్వర్యంలో 500 ద్విచక్ర వాహనాల్లో భారీ ర్యాలీ...

### వైభవంగా సాగిన కృష్ణదేవరాయల నగరోత్సవం...

### భారీ సంఖ్యలో పాల్గొన్న బలిజ సోదరులు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నాటికి నేటికి ఎన్నటికీ వన్నెతరగని శ్రీకృష్ణదేవ రాయల రాజనీతి స్ఫూర్తిదాయ కమని రాయలసీమ బలిజ మహా సంఘం జిల్లా అధ్యక్షులు తొండపునాటి శంకరయ్య అన్నారు. ఆదివారం అనంతపురం నగరంలోని శ్రీనివాస్ నగర్ బాలాజీ కళ్యాణ మండపంలో శ్రీకృష్ణదేవరాయల 555వ జయంతి కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. రాయలసీమ బలిజ మహా సంఘం యువజన అధ్యక్షులు తొండపునాటి రమేష్ రాయల్ ఆధ్వర్యంలో స్థానిక పవర్ ఆఫీస్ నుంచి సప్తగిరి సర్కిల్, క్లాక్ టవర్ మీదుగా శ్రీనివాస్ నగర్ బాలాజీ కళ్యాణ మండపం వరకు 500 కు పైగా ద్విచక్ర వాహనాల్లో వారి బైక్ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున యువత ఈ వేడుకల్లో పాల్గొన్నారు. బాలాజీ కళ్యాణ కళ్యాణమంటపంలో శ్రీకృష్ణదేవరాయలకు సుగంధ పుష్పాలతో నివాళులు అర్పించిన అనంతరం ఎంతో వైభవంగా నగరోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పావురాల శేఖర్, గురుమూర్తి, రవి, ధ్రువ, నాగేంద్ర, రాజేష్, రేవంత్, దినేష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# మాటతప్పిన నకిల్!!

▸▸ మొదటి పేజీ తరువాయి




భారీగా వసూలు చేసి, ప్రస్తుతం అజ్ఞాతంలోకి వెళ్ళినట్లు సమాచారం. నకిల్ మాట మేరకు 15 రోజుల్లో షో నిర్వహిస్తారని అందరూ భావించినా, ఆ షో కాస్త నేటికీ జరగక నెలలు గడిచిపోతున్నాయి. దీంతో డబ్బులు చెల్లించిన స్పాన్సర్స్ తిరిగి ఆ మొత్తాల కోసం ఆ ఫ్యాషన్ షో నిర్వాహకుడికి పదేపదే ఫోన్లు చేస్తూ ఉండడమే కాకుండా వెతుకులాట మొదలు పెట్టారని తెలిసింది. ఇదిలా ఉంటే మరి కొందరు బాధితులు ( స్పాన్సర్స్, చిన్నారుల తల్లిదండ్రులు) ఆ ఫ్యాషన్ షో నిర్వాహకునిపై ఎక్కడికక్కడ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు కూడా సన్నద్ధమవుతున్నారని తెలిసింది.

### మాకు నకిల్‌కు సంబంధం లేదు

హార్మోనిసిటీ డెవలపర్ రవి 'మేజర్ న్యూస్' చెబుతున్న ఆ చిన్నారుల ఫ్యాషన్ షో నిర్వాహకుడు ఈ నకిల్ కు తమ హార్మోనిసిటీకి, తమకు ఎలాంటి సంబంధం లేదని, గతంలో తమ వద్ద ఆయన ఓ చిరు ఉద్యోగిగా పని చేసి వెళ్లిపోయాడని, తర్వాత తమకు ఆయనకు ఎలాంటి సంబంధాలు లేవని, ఒకవేళ తమ పేరు చెప్పి ఎక్కడైనా వసూళ్లకు పాల్పడిన తమ దృష్టికి తీసుకువస్తే ఆయనపై తామే నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. తమకున్న మంచి పేరును ఇలాంటి వారి వల్ల చెడగొట్టే ప్రయత్నం చేస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. మోసాలకు పాల్పడుతున్న ఈ నకిల్ వ్యవహారాలకు సంబంధించిన మరింత సమాచారంతో 'మేజర్‌న్యూస్' మరో కథనం ప్రచురిస్తామని పాఠకులకు తెలియజేస్తున్నాము.

# ఉమ్మడి తెలుగు రాష్టాలకు ఒకే ఒక్క క్షేత్రం

▸▸ మొదటి పేజీ తరువాయి



పశువుకు అన్ని రకాలైన పోషకాలను అందించడంలో ఇది దోహదపడు తుందని ఆ సహాయసంచాలకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు.గత ఏడాది 2023-24 సంబంధించి పశుగ్రాస విత్తన ఉత్పత్తి క్షేత్రం నుండి కణుపులు,విత్తనాలను అందిస్తూ 27 లక్షల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయాన్ని అందించామని ఆయన అన్నారు. రెండు రాష్ట్రాలకు పశుగ్రాస విత్తన ఉత్పత్తి క్షేత్రం సంబంధించి ఉత్పత్తి కేంద్రం ఒక్కటే ఉండడం, ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా తెలంగాణలోని నిర్మల్, జగిత్యాల, అదిలాబాద్, జిల్లాలకు రైతుల అభ్యర్థన మేరకు, ఏపీలోని పులివెందల, శ్రీకాకుళం, విజయనగరం పలుచోట్లకు నాణ్యమైన కల్తీ లేని విత్తనాలను కనుపులను రైతులకు అందించడంలో మంచి ఫలితాలే సాధించామని ఆయన చెప్పుకొచ్చారు.

### క్షేత్రంపై దృష్టి పెడితే రైతులకు మేలు జరుగుతుంది

మేలు జాతి పశుగ్రాసానికి నిధులు వెచ్చించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవిన పెట్టడం. దీనివల్ల రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంలో ఈ క్షేత్రానికి ప్రభుత్వం నుంచి సహకారం లభించడం లేదు. దీనిని ఆసరాగా తీసుకున్న కొందరు ప్రైవేటు వ్యక్తులు నకిలీ విత్తనాలతో రైతులు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవాల్సిన దౌర్భాగ్యం నెలకొంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని క్షేత్రం క్షేత్రానికి సరిపడా నిధులు మంజూరు చేసి, రైతులను ఆదుకోవాలని ఆశిద్దాం. ఇక పోతే రాష్ట్ర బడ్జెట్ విషయంలో పశుగ్రాస విత్తన ఉత్పత్తి కేంద్రానికి అనుకున్న విధంగా నిధులు రాకపోయినా, ఆటుపోట్లను తట్టుకుంటూ విత్తన ఉత్పత్తి కేంద్రం ద్వారా రైతులకు మెరుగైన సేవల అందించడమేకాకుండా ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్న ఈ పశుగ్రాస విత్తన ఉత్పత్తి క్షేత్రానికి నిధులను కేటాయిస్తూ, తగిన సిబ్బందిని నియమిస్తూరైతులకు మెరుగైన మెలకువలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఘనంగా సింగరప్ప తిరునాల

**పామిడి, మేజర్ న్యూస్ :** పెన్నా నది ఒడ్డున క్షేత్రపాల కొండలో వెలసిన సింగరప్ప స్వామి తిరునాల ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజా మున నుంచే అర్చకులు రామేశ్వరశర్మ, అనీల్ స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు చేపట్టారు. మాఘమాసం మూడవ ఆదివారం తిరునాల జరుపడం ఆనవాయితీగా వస్తోందని భక్తులు తెలిపారు. పెన్నానదిలోని ఉత్తర దక్షిణ దశలకు పారుతున్న ఊటకాలువల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. తిరునాలకు చుట్టుపక్కల గల గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన



**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు ఆసుపత్రి కంటి సౌజన్యంతో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు 250 మంది రోగులకు వైద్య సేవలందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వీరిలో 68 మందిని శస్త్ర చికిత్సకు సిఫార్సుచేశారు. వీరందరికీ ఉచితంగానే శస్త్ర చికిత్స నిర్వహించనున్నట్లు ఆయుష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు పేర్కొన్నారు. ఈ శిబిరంలో పాల్గొన్నవారు.పామిడి లయన్స్. క్లబ్ అధ్యక్షుడు. రఘువీర్ అన్నదాన. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈవైద్య శిబిరం నందు లయన్స్. క్లబ్. అధ్యక్షుడు. రఘువీర్. ఉపాధ్యక్షుడు. పత్ర. శ్రీనివాసులు. ప్రధానకార్యదర్శి . జయరాం రావ్. కోశాధికారి. షెక్షా వలి. డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్స్. డాక్టర్, శాంతిప్రియ మరియు డాక్టర్ . మురళీ కృష్ణ ఆర్గ నైజింగ్, సెక్రెటరీ. రోషన్ జమీర్. లయన్స్. క్లబ్. డైరెక్టర్స్. గంగశేఖర్ ,ప్రసాద్ , ఆర్గనైజింగ్. మేనేజర్. శివప్రకాష్. మరియు లక్ష్మి హాస్పిటల్ సిబంది మరియు బెంగుళూర్ శంకర్.కంటి, ఆసుత్రి సిబంది పాల్గొన్నారు.ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భూకబ్జా దారులు 9మంది పై కేసు నమోదు

### భూకబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు : హెచ్చరించిన అర్బన్ సీఐ జయా నాయక్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణం , మండల పరిధిలో ఎవరైనా భూకబ్జాలకు ,దౌర్జన్యాలకు పాల్పడితే పీడీ యాక్టు ప్రయోగించి కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ జయానాయక్ హెచ్చరించారు. పట్టణంలోని కెబి ప్యాలెస్ రోడ్డు సర్వే నెంబర్ 232 లో 13.55 ఎకరాల భూమి పై వక్ఫ్ బోర్డు కు ,మాకు కోర్టు లో వాజ్యం నడుస్తోందని , ఆ భూమిలో కొంతమంది ఈనెల 15వ తేదీన అక్రమంగా చొరబడి రేకుల షెడ్ లు ఏర్పాటు చేస్తున్నారని , ప్రశ్నించిన నాపై దౌర్జన్యం చేశారని, భూకబ్జా పై ఆదివారం రిటైర్డ్ అధ్యాపకుడు డి. అయాబ్ ఖాన్ ఫిర్యాదు మేరకు తొమ్మిది మంది పై కేసు నమోదు చేసినట్లు ఆయన ఓ ప్రకటన లో తెలిపారు. భూ కబ్జాలకు పాల్పడినా.. ప్రోత్సహించినా.. పేదలు, మహిళలను బెదిరించి వారి భూములు లాక్కోవాలని చూసినా.. వదిలి పెట్టమని, వారు ఎంతటి వారైనా కటకటాల వెనక్కి వెళ్లక తప్పదని, అటువంటి వారిపై పీడీ యాక్టు ప్రయోగిస్తామని ఆయన హెచ్చరించారు.

## హంద్రీనీవా కాలువ

# లైనింగ్ పనులు నిలిపివేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను నిలిపివేసి, కుదుర్చుకున్న కాంట్రాక్టులను కూడా రద్దు చేసుకోకపోతే విధ్వంసం తప్పదని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హంద్రీనీవా కాలువకు లైనింగ్ చేస్తే చుక్కనీరు భూమిలో ఇంకవని, దీంతో భూగర్భ జలాలు పెరిగే పరిస్థితి ఉండదని, ఇది రైతులకు తీవ్ర నష్టం చేకూరుస్తుందన్నారు. కేవలం కాంట్రాక్టర్లు జేబులు నింపడానికి, తను కమిషన్లు తీసుకోవడానికి కోసమే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కాలువ లైనింగ్ పనులు చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటివరకు అనేకసార్లు హంద్రీనీవా కాలువ లైనింగ్ పనుల వల్ల నష్టాలను అనేకమార్లు తెలియజేశామని, అయినప్పటికీ కాలువ లైనింగ్ కు మొగ్గు చూపుతూ పనులు మొదలు పెట్టేందుకు సిద్ధమవుతున్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ లైనింగ్ పనులను జరగనివ్వమని హెచ్చరించారు. రైతులతో కలిసి కాంట్రాక్టర్లను, అధికారులను అడ్డుకుంటామని, పని చేసేందుకు వచ్చిన వాహనాలను విధ్వంసం చేయడానికి కూడా వెనకాడమని అల్టిమేటం జారీ చేశారు. వెంటనే హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను నిర్మించుకోవాలని హెచ్చరించారు.

### ఘనంగా శ్రీకృష్ణదేవరాయల

# 554వ జయంతి వేడుకలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : బలిజ సంఘీయులు ఆధ్వర్యంలో శ్రీ కృష్ణదేవరాయలు వారి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అనురాగ వృద్ధాశ్రమం నందు బ్రెడ్లు పండ్లు పంపిణీ కార్యక్రమం చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాయల్ రంగ మాట్లాడుతూ ఒక మరుపురాని భారత దేశ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు భాషకు గొప్ప పేరు తెచ్చిన మహనీయుడు, తెలుగు కవులు ఎనిమిది మందికి తన ఆస్థానంలో చోటు ఇచ్చి అష్టదిగ్గజాలుగా కీర్తించారు. హిందూ ధర్మ రక్షణ కోసం ఎన్నో ఆలయాలను నిర్మించారు. సాగునీరు, త్రాగునీరు కోసం ఎన్నో చెరువులు తవ్వించారు. వజ్రాలు వైడూర్యాలు రాశులుగా పోసి కృష్ణదేవరాయల సామ్రాజ్యంలో అమ్మినారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, జనసేన పార్టీ గుంతకల్లు నియోజకవర్గం బాధ్యుడు మణికంఠ, ప్రింటింగ్ ప్రెస్ పవన్, బెల్లం రాజు, జనసేన నాయకులు రాయల్ రంగ, టిడిపి నాయకులు ప్రతాప్, ఫణి, గాజుల రఘు, మిలటరీ హరి, ప్రసాద్, సుబ్బయ్య, మురళి, టైలర్ వీర తదితరులు పాల్గొన్నార్ణు

## నేడు భోగేశ్వరస్వామి కల్యాణోత్సవం



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలో వెలసిన భోగేశ్వర స్వామి దేవాలయంలో శివదీక్షా భక్తులు, భక్తాదుల సహకారంతో సోమవారం భోగేశ్వరస్వామి, ప్రసన్న పార్వతీ దేవి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు శివదీక్షా భక్తులు పేర్కొన్నారు. కల్యాణోత్సవం ను పురస్కరించుకొని ఆదివారం రాత్రి గణపతి దుర్గా సహిత రుద్రస్వాహాకార హెూమాలు చేపట్టారు. 17న ఉదయం 10 గంటలకు మేషలగ్నమందు భోగేశ్వర స్వామి, ప్రసన్న పార్వతీదేవి కల్యాణోత్సవం జరుగనున్నట్లు వారు తెలిపారు

## యథేచ్ఛగా ఎర్ర మట్టి తరలింపు...

### చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : నియోజకవర్గ కేంద్రం ఉరవకొండలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎర్రమట్టి తరలించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. అభివృద్ధి పనుల సాకుతో ఎర్ర మట్టి మాఫియా రెచ్చిపోతున్నా, రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అడిగేవారు లేరన్న ధీమాతో ట్రాక్టర్లకు ట్రాక్టర్లు ఎర్ర మట్టి తరలిస్తున్నారు. పట్టణ శివారులో లే అవుట్ లు విస్తరించడంతో వాటిని చదును చేసుకోవడానికి ఎర్రమట్టిని అక్రమంగా తరలించి సొమ్ములు చేసుకుంటున్నారు. దూరాన్ని బట్టి ట్రాక్టర్ ఎర్ర మట్టి రూ.600ల నుంచి రూ.800ల వరకు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు, హంద్రీనీవా, తుంగభద్ర ఎగువ కాలువ పొడవునా ఉన్న ఎర్రమట్టి యదేచ్ఛగా తరలిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. కాలువల వెంబడి ఉన్న ఎర్ర మట్టిని తరలించడం చట్టరీత్యా నేరం. భవిష్యత్తులో కాలువల పటిష్టతకు భద్రత కరువయ్యే పరిస్థితులు లేకపోలేదు. హంద్రీనీవా, హెచ్.ఎల్.సి కాలువల భద్రత పట్ల సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నా వారిలో చలనం లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అయినా ఎర్ర మట్టి తరలింపు ను నిలువరించాల్సిన రెవిన్యూ అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరించడంతో అక్రమార్కులు అడ్డు అదుపు లేకుండా ట్రాక్టర్లతో ఎర్ర మట్టి తరలింపే పనిగా పెట్టుకున్నారు. నిత్యం ఎర్ర మట్టి ట్రాక్టర్లతో తరలిపోతున్న రెవెన్యూ అధికారులు ఎలాంటి దాడులు చేయకపోవడం శోచనీయం. ఇప్పటికైనా ఎర్రమట్టి దందా ఆపేందుకు రెవెన్యూ అధికారులు తమ వంతు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.






# విద్యార్థులకు నైతిక విలువలను నేర్పించాలి

### మౌలానా సులేమాన్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : నేటి సమాజంలో ర్యాంకులు, మార్కులు ఎంత ముఖ్యమో నైతిక విలువలు కూడా అంతే ముఖ్యమని విద్యార్థుల్లో స్పృహని నింపి వారిలో ఆత్మవిశ్వాసంను పెంపొందించాలని తమిళనాడుకు చెందిన మౌలానా సులేమాన్ సాహెబ్ తెలిపారు. ఆదివారం ఉదయం అనంతపురం ప్రధాన కేంద్రంలోని తాడిపత్రి రోడ్డు వైపునున్న ఎన్టీఆర్ మార్గ్ వద్ద ముస్లిం మైనార్టీ విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన " వసీలా "ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తమిళనాడు రాష్ట్రం ఆంబూరు ప్రాంతానికి చెందిన మౌలానా సులేమాన్ సాహెబ్, ప్రత్యేక ఆహ్వానితులుగా ముఫ్తీ సలావుద్దీన్, ముక్తి హిలాల్ మాలిక్, మౌలానా మూస్తాక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మౌలానా మాట్లాడుతూ సేవా దృక్పథంతో నేటి కాలానికి అనుగుణంగా గుణాత్మకమైన విద్యను అందించే విధంగా పాఠశాల యజమాన్యం కృషి చేయడం ఎంతో అభినందనీయమైనదని తెలిపారు. ముఖ్యంగా ముస్లిం మైనార్టీ సమాజంలో నిరక్షరాస్యత తక్కువగా ఉంటుందని గ్రహించి సమాజంలోని ముస్లిం కుటుంబంల్లో ఉన్న పిల్లలకు ప్రోత్సహించే దిశగా వారిని విద్యకు చేరువగా తీసుకెళ్లి మంచి పౌరులుగా తీర్చి దిద్దాలన్న సంకల్పం ఎంతో గొప్పది అన్నారు. ముస్లిం సాంప్రదాయ రీతిలో క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను తయారు చేసే విధంగా పాఠశాలను అన్ని విధాల తీర్చిదిద్దడం ఉర్దూ తెలుగు ఇంగ్లీష్ రాష్ట్ర సిలబస్ తదితర సబ్జెక్టులలో విద్యా బోధనల కొరకు నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించడం కూడా హర్షణీయమైనదని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలతో ఇష్టపడి కష్టపడి చదవాలని తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవిస్తూ తల్లిదండ్రులు కన్న ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలన్నారు.నేటి తరుణంలో డ్రగ్స్, స్మార్ట్ ఫోన్ లకు దూరంగా ఉండాలన్నారు. పాఠశాల పరిసరాల్లో పర్యావరణ పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ పాఠశాల యాజమాన్యం అనుకున్న లక్ష్యాలను పూర్తిచేసే విధంగా పాఠశాల దినదినాభివృద్ధి చెందే దిశగా ఎల్లవేళలా అల్లా అనుగ్రహం ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కార్యవర్గ సభ్యులు అస్లం ,తాజ్ , ముస్లిం మత పెద్దలు, పుర ప్రముఖులు మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ఆధ్యాత్మిక ప్రసంగాలు ఖురాన్ పఠనం ప్రపంచ శాంతి కొరకు ప్రత్యేక దువా ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొద్దీన్, వసీలా సొసైటీ సభ్యులు ముఫ్తి సైఫులా, మొహమ్మద్ అస్లం, తాజుద్దీన్, శాహుల్, అస్లం భాష, రజాక్, రియాజ్, హిదాయత్ తదితరులు పాల్గొన్నారు.





## వేడుకగా ఏటి గంగమ్మ తిరునాళ్లు

### వేలాదిగా పుణ్యస్నానాలు ఆచరించిన భక్తజనం

**ఉరవకొండ, మేజర్ న్యూస్** : మాఘ మాసం మూడో ఆదివారాన్ని పురస్కరించుకొని వేలాదిగా భక్తులు తరలివచ్చి పెన్నా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి తరించారు. మండల పరిధిలోని పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపాన పెన్నా నదిలో ఆదివారం ఏటి గంగమ్మ తిరునాళ్లు వేడుకగా నిర్వహించారు. పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ఆధ్వర్యంలో పెన్నా నది ఒడ్డున సత్యనారాయణ స్వామి కి ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా ఆచరించారు. ఆలయ నిర్వాహకులు నది ఒడ్డున కొలువైన ఏటి గంగమ్మ అమ్మవారి ఉత్సవ మూర్తిని పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి, విశేష పూజలు జరిపారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్య కల్పించి, తీర్థప్రసాదాలను అందజేశారు. తదుపరి అమ్మవారి ఉత్సవ మూర్తిని విశేషంగా తరలివచ్చిన భక్తజన సందోహం నడుమ అక్కడే ఉన్న సత్యనారాయణ స్వామి కట్టువరకు భాజా భజంత్రీల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లారు. తదనంతరం అక్కడ అమ్మవారికి విశిష్ట పూజలు జరిపి అక్కడి నుంచి ఏటి గంగమ్మ అమ్మవారిని యధా స్థానానికి చేర్చారు. మాఘమాసం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భక్తులు పెన్నా నదికి పెద్ద ఎత్తున తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించి ఏటి గంగమ్మ అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఏటి గంగమ్మ తిరునాళ్లను పురస్కరించుకొని పెన్నా నది ఒడ్డున పెద్ద ఎత్తున గాజులు, బొమ్మల అంగళ్లు, చిన్నపాటి హెూటల్ లు ఏర్పాటు కావడంతో వ్యాపారాలు జోరందుకున్నాయి. మాఘమాసం సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఉదయము నుంచి సాయంత్రం వరకు మహిళలు వేలాదిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పెన్నహెూబిలం దేవాలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, మారెన్న, రామకృష్ణ, రాఘవేంద్ర, లక్ష్మీనారాయణ, నాగేంద్ర పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## జీవ వైవిధ్య పంటల విత్తనాలను బీజామృతంతో శుద్ధి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : బెలుగుప్ప మండలం శ్రీరంగాపురం యూనిట్ శ్రీ రంగాపురం గ్రామంలో స్వీటీ మరియు ఐఓ డిపిఏం వి లక్ష్మా నాయక్ ఆదేశాల మేరకు డిపి ఏం యు ఆఫీస్, అనంతపురం ఎన్ ఎఫ్ ఏ భానుమతి ఆధ్వర్యంలో శ్రీరంగాపురం రైతు భాస్కర్ పొలంలో 1ఎకరాలో పిఎండిఎస్ 6రకాల ప్రధాన పంటలు, 20రకాల జీవ వైవిధ్య పంటల విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేసి ఘనా జీవామృతంతో పాటు విత్తడం జరిగింది. అలాగే జనార్ధన్ రెడ్డి పొలంలో 4 ఎకరాల్లో వక్క, మునగ, అరటి, కూరగాయలు పెట్టిన మోడల్ కు, 20సెంట్లలో ఏటీఎం మోడల్ కు ద్రవ జీవామృతం స్ప్రేయింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సిబ్బంది భానుమతి, డివిజన్ సిబ్బంది ఎల్1 వన్నూరమ్మ, కాశీం, ఎల్2లు లోకేష్, నాగరాజు, ఎల్3లు తిప్పక్క త్రివేణి, ఎన్ ఎఫ్ ఐ యశ్వంత్, రైతులు భాస్కర్, శేఖర్, హనుమంతు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ అమ్మకాలపై బర్డ్ ఫ్లూ ప్రభావం

### వెలవెలబోయిన చికెన్ దుకాణాలు




**కూడేరు, మేజర్ న్యూస్** : ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం నందు బర్డ్ ఫ్లూ ప్రభావంతో ఆదివారం చికెన్ దుకాణాలు వేలవేల పోయినవి, బర్డ్ ఫ్లూ కోళ్లకు వ్యాధి విస్తరిస్తుందని, చికెన్ తినే ప్రియులు భారీగా తగ్గ ముఖం పట్టినట్లు చికెన్ దుకాణాలలో కనబడుతున్నది. అలాగే ప్రభుత్వ పాఠశాలలోనూ కోడిగుడ్లు కూడా విద్యార్థులకు ఇవ్వడం లేదని సమాచారం. బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ తోనే తెలుస్తున్నది. చికెన్ అమ్మకాలు దుకాణాలు యజమానులు మాట్లాడుతూ మొన్నటిదాకా చికెన్ బాగా వ్యాపారం జరిగేదని కోళ్లకు వ్యాధి సోకిందని అమ్మకాలు కూడా భారీగా తగ్గిపోయినట్లు వారు వాపోతున్నారు. అలాగే మటన్, చేపలురేటు కూడా గణనీయంగా పెరిగిపోవడంతో నిరుపేద మాంసం ప్రియులు దిక్కుతోచని స్థితిలో అయోమయంలో పడ్డారు. ఏది ఏమైనా కోళ్లుకు బర్డ్ ఫ్లూ వ్యాధులు ఉన్నాయా లేదా పలు సందేహాలతో ప్రజలు ఉన్నారు. ఇందుకు ప్రభుత్వ అధికారులు అధికారికంగా చొరవచూపి ప్రకటించాలని చికెన్ దుకాణాలు యజమానులు, మరియు చికెన్ తినే వారు కోరుతున్నారు.

# చోద్యం చూస్తున్న అధికారులు

## - కనీస చర్యలు లేకపోవడంతో దౌర్భాగ్యమైన పరిస్థితి

10 Feb 2025 - Page 1

**పరిగి మేజర్ న్యూస్ :** గోమాతగా పూజించే దేశం మనది. గోవులో ముక్కోటి దేవతలు కొలువై ఉంటారని బలంగా విశ్వసిస్తాం. మండల కేంద్రంలో అను మతులు తీసుకోకపోయినా మూగజీవాల గొంతులు కొస్తున్న అధికారులు ఈ విషయంలో అత్యంత బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. పక్కనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సచివాలయం-1 పాఠశాల పక్కనే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి ఈ మటన్ స్టాల్లో ఏమి జరుగుతుందో అందరికీ తెలుసు ఎవరికీ చెప్పుకోలేక విద్యార్థులు ప్రజలు ఆ రోడ్డు మీద నడవలేకపోతున్నారు పర్యవేక్షించాల్సిన అధికారులు కార్యాలయాలకే పరిమితం అవుతున్నారు వారంలో ఒక్కరోజు ఆదివారం కావడంతో అధికారులకు ఆరోజు సెలవు కావటంతో ఇదే అదును చేసుకొని పబ్లిక్ ప్లేస్లో కల్తీ మాంస0 జోరుగా కొనసాగిస్తున్నారు. అధికారులు కనీసం నోటీసులు ఇచ్చే ప్రయత్నం కూడా చేయలేదు. మరికొంతమంది అనారోగ్యంతో ఉన్న గోవులను సైతం వదలటం లేదు వధించి మండల వ్యాప్తంగా ఉన్న మటన్ స్టాటాల్ కు 100నుంచి 150 కేజీలు వరకు స్వయంగా వాళ్లే తెప్పించుకొని అమాయక ప్రజలకు విక్రయిస్తున్నారు. దీనికి తోడు వారంలో 6రోజులు చుట్టుపక్కల ఉన్న హిందూపురం గోరంట్ల గుడిబండ పావగడ చిక్బల్లాపూర్ మార్కెట్ సంతలో వీళ్ళ గ్యాంగ్ తక్కువ రేటుకు బేరం కుదుర్చుకొని వాటిని తరలించి ఒక్కసారిగా


పరిగిలో జోరుగా
పశు మాంసం విక్రయాలు
ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం
పట్టించుకునే వారు లేరు

ఆదివారం మధ్యలో ఒకరోజు నిర్దాక్షిణ్యంగా పశువులను వధించి లాభం పొందుతున్నారు. రైతుల దగ్గర మాయమాటలు చెప్పి అప్పుడే జన్మించిన చిన్న చిన్న లేగదూడలనూ 400నుంచి 800 తీసుకొని హిందూ పురం పట్టణ వ్యాపారస్తులకూ (కబాబ్) సెంటర్ వాళ్ళకి లేగదూడలను తరలిస్తు ఆదాయం పొందుతున్నారు , ఇది నిజంలో దాగివున్న సత్యం. మండల వ్యాప్తంగా ఉన్నా ఈ గ్యాంగ్ దగ్గర పశువులను వధించడానికి ఉపయోగించే పదునైన సత్తార్లు కత్తులు ఉండడంతో మండల వ్యాప్తంగా ప్రజలు భయపడి ఎవరికి చెప్పుకోలేకపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా వీరి పైన చర్యలు తీసుకోవాలని మండల వ్యాప్తంగా ప్రజలు కోరుకుం టున్నారు.

# అయ్యవారి బలవంతపు వసూళ్ళు




### సిల్వర్ జూబ్లీ వేడుకల నేపథ్యంలో అక్రమ దందా

### గతంలోనూ వైద్యులపై తీవ్ర వత్తిడి

### ఏ పని చేయాలన్నా మామూలు కట్టాలని హుకుమ్

### తీవ్ర దుమారం రేపుతున్న వసూళ్ల పర్వం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణ వ్యవహారం పెద్ద ఎత్తున అక్రమ వసూళ్లకు కేంద్రంగా మారింది. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ విధులు నిర్వహిస్తున్న వైద్యులపై వారితో పాటుగా వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న వారిపై బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని తీవ్రమైన ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వారితో పాటుగా చదువుకునే విద్యార్థులను సైతం వదలకుండా సిల్వర్ జూబ్లీ వేడుకలకు కప్పం చెల్లించాల్సిందేనంటూ రాజరికపు ధోరణితో భారీ ఎత్తున వసూళ్లకు తెర లేపాడు. వారు వీటికి సంబంధించి డబ్బులు అందించకపోతే వారిని వేధింపులకు గురి చయడం ఇష్టానుసారంగా వేధించడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది.

### ప్రతి ఒక్కరికి ఒక లెక్క...

ప్రస్తుత రాజకీయ నాయకుడు ఆనాడు సినిమాల్లో తనకొక తిక్క ఉంది దానికి ఒక లెక్క ఉంది అని చెప్పారు. అదే తీరుతో ప్రస్తుతం ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్న పెద్దమనిషి ప్రతి ఒక్కరికి ఒక రేటును కట్టారు. దానికి అనుగుణంగా వారు చెల్లించాల్సిన పరిస్థితిని సృష్టించారు. ఉదాహరణకు ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ గతంలో ప్రభుత్వ ప్రత్యేక విభాగానికి అధికారిగా వ్యవహరించాడు. ఆయన ఆ సమయంలో రెండు చేతుల సంపాదించాడు. లక్ష రూపాయలు తెచ్చి ఇవ్వాల్సిందే అంటూ హుకుం జారీ చేశాడు. దీనితోపాటు మరో ప్రొఫెసర్ ఈయనకు బయట క్లినిక్ నడుపుతున్నాడు. అతను 2 లక్షలు అందించాల్సిందే అంటూ ఇలా ప్రతి తలకు ఓ రేటును ఫిక్స్ చేశాడు. వారితో బలవంతంగా వసూళ్లు చేసి సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించేందుకు వాటిలో భారీ ఎత్తున నొక్కేసే కుట్రను చేశాడు.

### విద్యార్థులది మరో ఘోరం

ప్రస్తుతం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి ఐదువేల చొప్పున తమకు అందించాలంటూ దానికి సంబంధించిన ప్రత్యేక ఆర్డర్ ను కూడా ఆయన విడుదల చేశాడు. తాము ఎంబిబిఎస్ ను ఇక్కడ పూర్తి చేయలేదని తమకు ఏంటి సంబంధం అంటూ వారు వాపోతున్నారు. ఇలా ఇష్టానుసారంగా ప్రతి ఒక్కరికి ఒక రేటును ఫిక్స్ చేసి వారి ద్వారా లక్షల రూపాయలను కాజేస్తున్నారు. ఏదైనా బలంగా మాట్లాడితే వారిని వేధించడం ఈయన చేస్తున్న ప్రధాన కారణం. ఉన్నతాధికారులకు నివేదించాలన్న భయపడే పరిస్థితి నెలకొంది.

ప్రభుత్వ మెడికల్ కళాశాలకు వచ్చే పూర్వ విద్యార్థులతో కూడా ఇదే తీరుగా వ్యవహరిస్తూ వేలకు వేలు వారి నుంచి వసూళ్లకు ఈయన తేరా లేపారని విమర్శిస్తున్నారు. ప్రధానంగా మెడికల్ కళాశాలకు సంబంధించి స్వతహాగా వేడుకలు నిర్వహించేందుకు ముందుకు వచ్చే వారితో వసూలు చేయడం ఆనవాయితీగా ఉంటుంది. కానీ ఈయన మాత్రం దానికి భిన్నంగా ఏ చిన్న అంశానికి సంబంధించి కళాశాలకు వచ్చిన వారిని వేలకు వేలు అడుగుతూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ విమర్శిస్తున్నారు.

### వరదల పేరుతో భారీ వసూలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో కేరళలో వరదలు వచ్చాయి. ఆ సమయంలో భారీ ఎత్తున ప్రొఫెసర్లు సిబ్బందితో వసూళ్లను చేసి ప్రస్తుత రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి చెక్కును అందించేందుకు తహతహలాడారు. దీనిపై ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు సిబ్బంది పెద్ద ఎత్తున వాట్సాప్ ద్వారా ఈ అంశానికి సంబంధించి తమ గోడును వెల్లబోసుకున్నారు. ఈ పెద్దమనిషి రాష్ట్రంలో వరదలు వచ్చినప్పుడు వాటికి సంబంధించి కనీసం ఒక్క రూపాయి కూడా అందించకుండా ఎందుకు నిర్లక్ష్యం చేశాడని ప్రతి ఒక్కరూ ప్రశ్నిస్తున్నారు. వీటిలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడడమే కాకుండా ఇష్టానుసారంగా దోపిడీ చేశారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇతర రాష్ట్రంలో జరిగిన నష్టానికి తన వంతు బాధ్యతను చేసిన ఈ అధికారి రాష్ట్రంలో జరిగిన నష్టానికి ఎందుకు స్పందించలేదని వారు ప్రశ్నిస్తున్నారు.

### నిధుల దోపిడీ

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఇస్తానుసారంగా వివిధ పనులను చేపట్టి వాటిలో భారీ ఎత్తున వాటాలను గుంజుతున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో పీజీ హాస్టల్ సంబంధిత విద్యార్థులే తమ కొంత మొత్తాన్ని వేసుకొని నడిపేవారు. కానీ దానిని ఈయన స్వాధీనం చేసుకొని పెద్ద ఎత్తున అక్రమానికి పాల్పడ్డాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు అక్కడ ఇస్త్రీ కోసం ప్రత్యేకంగా ఒక మనిషిని కేటాయించి వారి ద్వారా ప్రతి అంశంలోనూ తనకు వాటా కావాలని భారీ ఎత్తున డిమాండ్ చేస్తున్నట్లు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించి ఇటీవల భారీ ఎత్తున చోరీ చోటు చేసుకున్న నేపథ్యంలో కనీసం వాటిని కట్టడి చేసే ప్రయత్నం కూడా చేయలేదు. అదేవిధంగా ఈయన బాగోతాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఇబ్బందులకు గురవుతున్న పట్టించుకునే వారు లేరు అంటూ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

### ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ అన్నా దొరుకుతుందేమో కానీ...

రాష్ట్రాన్ని పాలించే రాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ దొరుకుతుందేమో గాని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించిన ఉన్నతాధికారి అపాయింట్మెంట్ దొరకాలంటే దేవుడు దిగి రావాలి. ఎప్పుడూ అందుబాటులో ఉండరు ప్రొఫెసర్లకు రోజుల తరబడి వేచి చూడాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. అసలు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇటీవల ఈయన చేసిన దౌర్భాగ్యపు పనులతో అడిషనల్ డీఎంఈ విచారణకు వచ్చారు. కానీ ఆయన ముందు ఈయనపై ఫిర్యాదు చేసేందుకు వెనుకడుగు వేశారు. దీంతో మరింతగా చెదరేగిపోతూ వసూళ్లకు పాల్పడుతున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఈ అంశంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# హెల్మెట్ ధరింపు ప్రాముఖ్యతపై పోలీసుల అవగాహన... వాహనాల తనిఖీ



**పుట్టపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా వాహ నాల తనే తనిఖీలు చేపట్టారు. అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేసే విధంగా పోలీసులు తీసుకుంటున్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు చేపట్టారు. హెల్మెట్ ధరింపు ప్రాముఖ్యతపై పోలీసులు వాహనచోదకులకు అవగాహన కల్పిస్తున్నారు. వాహనాల తనిఖీ చేపట్టి హెల్మెట్ ధారణ ఆవశ్యకత పై చైతన్యం చేయడంతో పాటు రోడ్డు భద్రత నిబంధనల అమలుపై దృష్టి సారించారు. ఓవర్ లోడింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రంకన్ డ్రైవ్ , సెల్ ఫోన్ డ్రైవింగ్, తదితర ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రికార్డులు లేని ద్విచక్ర వాహనాలకు ఫైన్లు వేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని కోరారు. గ్రామాలలో పర్యటించి గ్రామస్తులకు సైబర్ నేరాలు బాల్యవివాహాలు డయల్ 100, వంటి వాటిపై అవగాహన కల్పిస్తూ గ్రామాలలో గొడవలకు వెళ్లకుండా అందరూ ప్రశాంతంగా జీవించాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పద కలిగిన వారు గ్రామాల్లోకి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# ఎస్పీ మేడం.. ఎస్సై ను నియమించరూ..

### నాలుగు నెలలుగా ఎస్ఐ, ఏఎస్ఐలు లేరు

### వెలవెలబోతున్న పోలీస్ స్టేషన్..




**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు అధికారులు లేక వెలవెలబోతోంది. నాలుగు నెలల క్రితం ఎస్సై కృష్ణవేణి బదిలీ కాగా అప్పటినుండి నేటి వరకు ఎస్సై ను నియమించలేదు. అలాగే ఏఎస్ఐ కూడా బదిలీపై వెళ్లడం జరిగింది. పోలీస్ స్టేషన్లో కేవలం హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. నంబులపూలకుంట ఎస్సై వలి భాష ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. మండలం లోని పలు సమస్యలపై ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ కు రావడం.. అధికారులు లేనీ తీరు గమనించి వెళ్లిపోవడం వారి వంతుగా మారింది. ఇటీవల కాలంలో మండలం లో పేకాట, బెల్ట్ షాపులు ఎక్కువైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాగే మరి కొంతకాలం పరిస్థితి కొనసాగితే శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితులు కూడా తలెత్తే అవకాశం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.జిల్లా ఎస్పీ మేడం స్పందించి గాండ్లపెంట పోలీస్ స్టేషన్ కు ఎస్సైను, ఏ ఎస్ఐను నియమించాలని మండల ప్రజలకు కోరుతున్నారు.

### లేపాక్షి దేవాలయంలో

# పురాతన కలశాలకు మోక్షం





**లేపాక్షి,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ దుర్గా పాపనా శేశ్వర వీరభద్ర స్వామి దేవాలయంలో జరిగే మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించు కుని ఆలయంలో ఉన్న పురాతన గాలి గోపురాలపై ఉన్న కలశాలు గర్భగుడిలో గంటలు మూల విరాట్ కు అలంకరించే ప్రభావలి ఉత్సవ వాకిలికి దాదాపు 50 వేల రూపాయల ఖర్చుతో మరమ్మతులు చేసి గోల్డ్ పాలిష్ చేయించారు .50 సంవత్సరాల నుండి మరుగునపడిన కలశాలు గంటలతో పాటు వీరభద్ర స్వామి పాపనాశేశ్వర ధ్వజస్తంభం దుర్గాదేవి పార్వతి దేవి విగ్రహాలు గోల్డ్ పాలిష్ వేసి మెరుపులు తిట్టారు. ఆలయ గోపురాల్లో కలశాలు ఏర్పాటు చేయడం పట్ల దేవాలయం ఎంతో ఆకర్షణ యంగా కనబడటంతో ఇది భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక





-చదువుకున్న పాఠశాలలో మొక్కలు నాటి ఆదర్శం
-మాతోటి విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తాం

**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** పూర్వ విద్యార్థులు అపూర్వకంగా కలిశారు. తమ చదువుకున్న పాఠశాలలో మొక్కలు నాటి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు సత్కరించారు. బత్తలపల్లి మండలం నల్లబోయినపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 2005- 2006 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులందరూ కలిశారు. పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రహల్లాదనాయుడు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి గురువులు రావడంతో వారికి ఘనంగా స్వాగతించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. చదువుకున్న సమయంలో జరిగిన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని నెమరేసుకున్నారు. నాడు ఉపాధ్యాయులు మాకు విద్యాబుద్ధులు నేర్పడం వల్లే మేము ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామని విద్యార్థులు ఉద్బోధించారు. అనంతరం పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు నరహరి, నాగమణి, మాధవి, లాలప్ప, పార్వతమ్మలకు అందరికీ శాలువాలు కప్పి సత్కరించారు. దాదాపు 19 సంవత్సరాలు తర్వాత కలవడంతో వారు హోదాల్లో పని చేస్తున్నవి పరిచయాలు చేసుకున్నారు. వారి తోటి చదువుకున్న కొందరు విద్యార్థుల ఆకాల మరణం చెందడంతో వారికి మౌనం పాటించి నివాళులు అర్పించారు.

**మొక్కలు నాటి ఆదర్శం...**

పాఠశాలలో చదివే సమయంలో ఉపాధ్యాయులు మా చేతుల మీదుగా మొక్కలు సంరక్షించే బాధ్యత కూడా మాకే వదిలిపెట్టడంతో నేడు వృక్షాలుగా మారాయి అన్నారు. అందుకే మళ్ళీ కూడా తమకు తోచిన విధంగా మొక్కలు నాటి సంరక్షిస్తామని నాటి విద్యార్థి జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మా విద్యార్థులందరికీ గుర్తుగా ఈ మొక్కల పెంపకమే నిదర్శమని వీటి సంరక్షించి మొక్కలు వృక్షాలుగా మారుస్తామని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులందరూ కలిసి మాతో చదువుకొని కొందరు వెనకబడ్డారని వారికి మాకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తామని విద్యార్థులందరూ పేర్కొన్నారు.

# బలిజలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే బలిజలకు కేటాయించిన స్థలాన్ని అధికారికంగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్న నియోజకవర్గ కూటమి నాయకులు చర్యలు తీసుకోవాలని సోమందేపల్లి మండలానికి చెందిన శ్రీ సజ్జగంట రంగనాథ స్వామి బలిజ సేవా సంఘ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బలిజలకు గతంలో కేటాయించిన స్థలంలో ఆదివారం శ్రీకృష్ణదేవరాయల జయంతిని మండల బలిజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సజ్జగంటా రంగనాథ స్వామి బలిజ సేవా సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందర పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ నరసింహారావు, ప్రస్తుత మంత్రి భర్త వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గతంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బలిజలకు గతంలో కేటాయించిన స్థలాన్ని అధికారికంగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ఆ స్థలంలో బలిజలకు అవసరమైన భవన నిర్మాణానికి ప్రభుత్వ పరంగా మరియు వ్యక్తిగతంగా కూడా ఆర్థిక సాయం చేస్తామని అదేవిధంగా తెలుగుదేశం పార్టీలో బలిజలకు రాజకీయ ప్రాధాన్యత ఇస్తామని, మండల ప్రముఖ తెలుగుదేశం నాయకుల సమక్షంలో హామీ ఇవ్వడం జరిగిందని, హిందూపురం పార్లమెంట్ మెంబర్ పార్థసారథి కూడా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే బలిజలకు గత తెలుగుదేశం ప్రభుత్వంలో కేటాయించిన స్థలాన్ని అధికారికంగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగింది అయితే ప్రభుత్వం ఏర్పడి 9 నెలల కాలం అయినా కూడా వారిచ్చిన హామీలు నెరవేర్చలేదు. బలిజల ఓటు బ్యాంకును ఉపయోగించుకున్న రాజకీయ పార్టీలు వారి హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జవ్వాజి రమేష్, అస్వర్థ, పులివెందుల నారాయణస్వామి, డాక్టర్ సూర్యనారాయణ, ముద్దప్ప, రామదాసు, కడపల్లి వెంకటరమణ, జనసేన నాయకుడు గంగాధర్, భజన రంగప్ప స్వామి, కిరణ్, చలపతి, తరుణ్, మూర్తి, సిరి వేలు రంగా, చంద్ర, పెద్ద సుబ్బన్న, పట్టా నారాయణ, తదితర శ్రీ సజ్జగంట రకనాథ స్వామి బలిస సేవా సంఘ సభ్యులు పాల్గొన్నారు

## కృష్ణదేవరాయల జయంతి వేడుకలు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్** సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో దుకాణాలు సాయి ఆరామం నందు శ్రీకృష్ణ దేవరాయలు వారి జయంతి వేడుకను ఘనంగా జరుపుకోవడం జరిగింది రాయలవారు దక్షిణ భారతదేశం లో అందించిన సేవలును గుర్తించి వారి విగ్రహాలు ఏర్పాటుకు ప్రభుత్వం పరమేషన్ లు ఇవ్వాలి అదే విధంగా కాపు కార్పొరేషన్ కి అధిక నిధులు మంజూరు చేసి ప్రతి జిల్లాకు ఒక డైరెక్టర్ ని ఎంపిక చేసి వారి ధ్వారా కాపు రుణాలు ప్రభుత్వ పతకాలు అందే విధంగా చూడాలని అదేవిదంగాశ్రీకృష్ణ దేవరాయలు వారి50"అడుగుల విగ్రహాలను బుక్కపట్నం అనంతపురం చెరువుల మధ్య ఏర్పాటు చేయాలని రాయలువారి జయంతి, వర్ధంతి, పట్టాభిషేక మహోత్సవాలను పెనుకొండ చంద్రగిరి కోటలానందుప్రభుత్వం జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు గారిని, ఉప ముఖ్య మంత్రి, పవన్ కళ్యాణ్ గారిని,రాయలసీమ బలిజ సంఘాల ధ్వారా పుట్టపర్తి బలిజ సంగం నాయకులు కోరడం జరిగింది, ఈ కార్యక్రమం లో రాయలసీమ బలిజసంగం నాయకులు చింతా దామోదర్ మల్లికార్జున ఆంజినేయులు కాన శ్రీనివాసులు %, రాము మధు దాసరి సెంకర శ్రీనివాసులు మైలే సెంకర, గూడా సోముశేఖర్ జయరాం మారుతి సూరి నాగరాజు తదితరులు బలిజ సంగీయులు పాల్గొనడం జరిగింది.



### కుంటిమద్దిలో ఘనంగా

## శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు

**రామగిరి మేజర్ న్యూస్:** ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయల జయంతిని ఆదివారం మండలంలోని కుంటిమద్ది గ్రామంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయల చిత్రపటాన్ని కుంటిమద్ది పురవీధుల్లో ఘనంగా బాణాసంచులతో ఊరేగింపు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ రాయల్, ఈసరాల శేషు, బలిజ సంఘం కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఆలయ ధర్మకర్త ఆరాధనోత్సవాలు



బత్తలపల్లి మేజర్ న్యూస్ : బత్తలపల్లి మండలం ఈదుల మస్టూరు గ్రామానికి చెందిన కాటి కోటేశ్వర దేవస్థానం మాజీ ధర్మకర్త క గోపాల్ రెడ్డి ఆరాధనోత్సవం నేడు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. గ్రామంలోని ఆయన ఘాటు వద్ద కార్యక్రమాలు నిర్వహించి అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా సాయంకాలం శివునికి పూజతో పాటు శివ భక్తులకు బిక్ష కూడ ఏర్పాటు చేశామని కావున మండలంలోని భక్తులందరూ పాల్గొనాలని పేర్కొన్నారు. ఇప్పటికే ఏర్పాట్లు నిర్వాకులు పరిశీలించి, పూర్తి చేసినట్లు వివరించారు. కాటు కోటేశ్వర క్షేత్రానికి ఆయన సుదీర్ఘకాలం పాటు సేవలందించి, ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

## నాయి బ్రాహ్మణ విజయభేరీ సభకు తరలి రండి

**రామగిరి మేజర్ న్యూస్:** ఈ నెల మంగళవారం నాడు గోరంట్ల మండలం బీనవాండ్లపల్లి లో జరిగే నాయి బ్రాహ్మణ విజయభేరి సభకు అందరూ తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా సత్యసాయి జిల్లా నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు రామగిరి రామాంజనేయులు (బిగ్బాస్) పిలుపునిచ్చారు.

## దుర్గమ్మ పరుస కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు.

-ఏర్పాట్లు పరిశీలించిన రామ్మూర్తి నాయుడు...

**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలోని గంగంపల్లి గ్రామ సమీపంలోని త్వరలో జరగబోయే దుర్గమ్మ పరుష కార్యక్రమం సమీపిస్తుండడంతో ఎమ్మెల్యే పరిటాల సునీత, యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ఆదివారం దుర్గమ్మ ఆలయ సమీపంలో కంప చెట్లు మరియు చెత్తాచెదారం శుభ్రం చేశారు. ఈ ఏర్పాట్లను టిడిపి సీనియర్ రామ్మూర్తి నాయుడు మరియు గంగంపల్లి గంగాధర్, నసనకోట ,వెంకటాపురం గ్రామాల ప్రజలు అందరూ కలిసి ప్రారంభించారు. ఈ పరుస కార్యక్రమం మే నెలలో జరిగే అవకాశం ఉందని వారు తెలిపారు.

## మాజీ జెడ్పిటిసిని పరామర్శించిన టిడిపి నాయకుడు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** మండల మాజీ జిల్లా పరిషత్ సభ్యులు రంగేపల్లి వెంకటరమణ ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకొని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా వారి స్వగృహం నందు టిడిపి నాయకులు వెళ్లి ఆత్మీయ పలకరింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, సోమందేపల్లి మండల కన్వీనర్ సిద్దలింగప్ప, పెనుకొండ పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, సర్పంచ్ నరసింహులు, నాయకులు చంద్రశేఖర్, అనసూయమ్మ , రత్నమ్మ,కురబ నంజుండ, చాలకూరు శ్రీరాములు, సూరి, సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా గోరంట మండలం పరిధిలోని మందలపల్లి గ్రాము పంచాయతి నందు సత్యసాయి పూర్వపు విధ్యార్థులు మరియు సత్యపోయి సేవా సంస్థలు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించటం జరిగింది. ఈ వైద్య శిబిరంలో దంత పరిక్షలు 75 మందికి జనరల్ 78 కంటివి భాగము 50 మందికి మొత్తం 203 మందికి చికిత్సలు చేసి అవసరమైన వారికి శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిట ఆస్పత్రికి రేపర్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో డా సుమ, డా స్వరూప, డా ప్రజ్వల్, డా రమా, డా వేసవి, జోనల్ కో ఆర్డినేటర్ సిఆర్ ఆర్ఎడి గోరంట్ల మంతల సేవాదళ్ ఇన్చార్జి భాస్కర్ రెడ్డి, మండల పల్లి భజన మంతేతి, కన్వీనర్ రఘునాధ్, గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎమీలో ముసలి రెడ్డి, పంచాయితీ కార్యదర్శి కె జయసోౖలరెడ్డి మరియు సేవాదళ సభ్యులు పాల్గోన్నారు

# వైసీపీకి బిగ్ షాక్

## టీడీపీలోకి 200 మంది చేరిక

### ఎంపీపీ, వైస్ ఎంపీపీ లతోపాటు,ఇద్దరు ఎంపీటీసీలు చేరిక

**అగళి మేజర్ న్యూస్:** అగళి మండలంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది.వైసీపీ, నాయకులు, కార్యకర్తలు సుమారు 200 మంది వైసీపీ పార్టీని వీడి మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో శనివారం టిడిపిలో చేరారు. అగళి మండలం నుంచి ఎంపీపీ రేణుక కామరాజు,వైస్ ఎంపీపీ గాయత్రి హేమంత్ రాజు, ఇనగలూరు ఎంపీటీసీ నాగరాజు,పి.బ్యాడిగెర ఎంపీటీసీ జయమ్మ సుగూ రప్ప (సురేష్ )ఎఫ్.పి.షాప్ డీలర్లు కోడిపల్లి డీలర్ గుండురావు, కరిదాసనపల్లి డీలర్ నాగేంద్ర, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, పి.బ్యా డిగెర మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ బాలు, కోడిపల్లి మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు కుమార్,నరసింహమూర్తి, నాయకులు జంగమరహల్లి మంజునాథ్,బాబు తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో అగలి మండలం నుంచి దాదాపు 200



మంది వైసీపీ నుంచి టిడిపిలోకి చేరారు.వీరికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు తెలుగుదేశం పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేణుక కామరాజు మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని చంద్రబాబు మాత్రమే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపగలరని టిడిపిలో చేరినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి,మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బసవరాజు, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, చలపతి,షౌకత్,శివప్ప, మంజు చరణ్,ఆర్జీ పల్లి సర్పంచ్ సన్నమ్మ రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి పూజలు నిర్వహిస్తున్నారు...

# అధికారులు న్యాయం చేయాలి...

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** బుక్కపట్నం మండలంలోని చెన్నరాయుని స్వామి ఆలయం అర్చకత్వం విషయంలో కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి పూజలు నిర్వహిస్తున్నారని తంగేమ్ వంశీయులు ఆంజనేయులు, ఆదినారాయణ, నాగభూషణ, కిష్టప్ప తదితరులు వాపోయారు. ఆదివారం వారు పుట్టపర్తిలో విలేకరులతో మాట్లాడుతూ చెన్నరాయుని స్వామి అర్చకత్వం విషయంలో తంగేమ్ – చిల్లా కుటుంబ సభ్యులకు కోర్టు మరియు దేవాదాయ శాఖ జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఒక్కొక్క ఏడాది ఒక్కొక్క వంశీయులు అర్చకత్వం నిర్వహించుకోవాలని పేర్కొందన్నారు. గత ఏడాది జులై 1 నుంచి ఈ ఏడాది జూన్ 30వ తేదీ వరకు తంగెం వంశీయులు అర్చకత్వం నిర్వహించుకోవాలని ఆదేశాలు జారీ చేయగా, శనివారం జరిగిన తడక మహోత్సవ కార్యక్రమాన్ని తంగెం వంశీయులు నిర్వహిస్తున్నట్టు పత్రికలకు ప్రకటనలు ఇచ్చి ఆ ప్రాంతానికి మా వంశస్తులను రానీయకుండా చిల్లా వంశీయులు మాదప్ప,



చెంద్రాయుడు, ముద్దప్ప, చిట్టప్ప, కళ్యాణ్ తది తరులు పూజలు నిర్వహి ంచారని, కోర్టు – దేవా దాయ శాఖ ఉత్తర్వులను పక్కన పెట్టి చిల్లా వంశీయులు పూజలు కొనసాగిస్తున్నారన్నారు. ఏడాదికి ఒక వంశం అర్చకత్వం నిర్వహిం చాలని ఆదేశాలు ఉండగా, ఆ ఆదేశాలను తాము క్రమం తప్పకుండా పాటిస్తు న్నామ ని, ప్రస్తుతం తమ వంశీయులు పూజలు నిర్వహించాల్సి ఉండగా చల్లా వంశీ యులు దౌర్జన్యంగా అర్చకత్వం నిర్వహిస్తున్నారని, ఈ విషయాన్ని బుక్కపట్నం పోలీసులకు తెలియపరచగా వారు సైతం స్పందించలేదని పూజారి ఆంజనే యులు పేర్కొన్నారు. కోర్టు మరియు దేవాదాయ శాఖ ఉత్తర్వులను అమలు చేయాలని తాము కోరుతున్నామన్నారు. ఈ విషయంపై సోమవారం జిల్లా ఎస్పీకార్యాలయంలో ఫిర్యాదుచేస్తామని అర్చకుడు ఆంజనేయులు పేర్కొన్నారు.

## రైతు కుటుంబాన్ని పరామర్శించిన పవన్ కుమార్ రెడ్డి



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పూలకుంటపల్లికి చెందిన చంద్రశేఖర్ యువరైతు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ,వాల్మీకి స్కూల్ అధినేత పవన్ కుమార్ రెడ్డి ఆదివారం మృతిని కుటుంబాన్ని పరామర్శించారు. కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అనంతరం రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువుల కోసం పల్లెల్లో పర్యటిస్తున్న ప్రిన్సిపాల్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** మార్చి ఒకటో తేదీ నుండి జరగబోయే ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో మెరుగైన ఫలితాల సాధన దిశగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయుల బృందం కణేకల్ మండలంలోని గ్రామాల్లో ప్రయత్నిస్తున్న దిశగా అందులో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు శనివారం రాత్రి మరియు ఆదివారం కలేకుర్తి మరియు మాల్యం గ్రామాలలో రాత్రిపూట విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు అనే విషయంపై తనిఖీ చేసి పరిశీలించడమైనది. మరియు విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు అనే అంశంపై విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా మాట్లాడడం జరిగింది. పరీక్షలకు సమయం తక్కువగా ఉన్నందువల్ల మీ పిల్లల్ని రాత్రిపూటను మరియు తెల్లవారుజామున కూడా పిల్లలు లేపి చదివించాలని తల్లిదండ్రులకు సూచించడం అయినది. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయంలో తమ అభిప్రాలను సానుకూలంగా వ్యక్తం చేస్తూ స్పందించారు. అదేవిధంగా ఇంటర్ పాస్ అయిన తర్వాత కూడా మీ అమ్మాయిలను మరియు మీ అబ్బాయిలను ఉన్నతమైన చదువులు కూడా చదివించాలని తెలియజేయ డమైనది. చదువులను ఎవరు కూడా మధ్యలో మానేయకూడదు అనే విషయాన్ని విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయడమైందని ప్రిన్సిపాల్ ఆంజనేయులు మరియు కళాశాల బృందం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హంద్రీనీవా లైనింగ్ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ఎమ్మెల్యే



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండలం జానకం పల్లి గ్రామంలో సోమవారం ఉదయం 11 గంటలకు హంద్రీనీవా లైనింగ్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరవుతారని. బుక్కపట్నం మండల కన్వీనర్ మల్రెడ్డి తెలియజేశారు మాట్లాడుతూ ఎమ్మెల్యే తో పాటు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి , ఇరిగేషన్ శాఖ అధికారులు ,ఇతర ప్రజా ప్రతినిధులు హాజరవుతారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పర్యటన సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పోటీల్లో రాణించిన అండర్ 19 జట్టు



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని బౌద్ధ డిగ్రీ కళాశాల క్రీడా మైదానం నందు ఆదివారం జరిగిన మ్యాచ్లో అండర్–19 జట్టు రాణి. 20 ఓవర్ లో 100 పరుగులు చేశారు. నరసింహ 50, తరుణ్ 43 పరుగులతో రాణించారు. అండర్ 16 జట్టు 80 పరుగులు మాత్రమే చేయగలిగింది. నందకిషోర్, బన్నీలు రాణించడం జరిగిందనీ క్రికెట్ కోచ్ నజీర్ తెలిపారు. కదిరి మండల క్రికెట్ సంఘం సభ్యులు, క్రీడాకారులు తిలకించారు.

## నూతన ఆలయ నిర్మాణానికి 50వేల విరాళం..

**గుడిబండ మేజర్ న్యూస్ :** గుడిబండ మండల పరిధిలో గల చిగుతుర్పి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి చిగుతుర్పి గ్రామా నివాసి అయిన హనుమంతే గౌడ్ 50 వేల రూపాయలను ఆదివారం రోజు ఆలయ కమిటీ సభ్యులకు తన చేతుల మీదుగా అందజేశారు అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ..నూతన ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన హనుమంతే గౌడ్ బెంగళూరులో స్థిర పడివున్నా కూడా తన స్వగ్రామం పై ఉన్న అభిమానంతో విరాళం అందించాడని గ్రామస్తులు తెలియజేశారు ఈ సందర్భంగా హనుమంతే గౌడు మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలియజేశారు.

## మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ



**కదిరి, మేజర్ న్యూస్ :** మార్చి 2న ధర్మవరం పట్టణంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం శ్రీ సత్య సాయి జిల్లా ప్రథమ కౌన్సిల్ మహాసభకు సంబంధించి పోస్టర్లను ఆదివారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ మహాసభకు సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కార్యదర్శి రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు ఫకృద్దీన్, గౌరవ అధ్యక్షులు హత్మారెడ్డి కార్యదర్శి నాగమణి ఆర్గనైజింగ్ సెక్రటరీ హరి ప్రసాద్, కోశాధికారి చెన్నయ్య శెట్టి, డాక్టర్ హుస్సేన్, పీ. రామ చంద్రారెడ్డి, సుధాకర్, రామాంజనేయులు, గోపి నాయక్, దేవ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎం.అగ్రహారం పంచాయతీ చెవిటివారిపల్లి యందు విశ్రాంత ఉపాధ్యాయుడు ఓబుల్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. పలువురు నాయకులు ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయుడిగా ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. నివాళులర్పించిన వారిలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ మండెం రవి కుమార్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కురుకూరు నిరంజన్ రెడ్డి, పొలం మాధవ రెడ్డి, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే ఈరన్న



**మడకశిర, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణానికి చెందిన సర్వేయర్ శివప్రసాద్ కుమారుని వివాహ వేడుకలు అనంతపురం పట్టణం లోని జీఎంఆర్ పంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఈరన్న హాజరయ్యారు. అనంతరం ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ ఆశ్వత్ నారాయణ, మాజీ ఎంపీపీ ఆదినారాయణ, కరియన్న, మూర్తి, నాగరాజు, బిరలింగ, బాలు, తదితరులు పాల్గోన్నారు.

## ఆటోని ఐచర్ వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని నిదనవాడ గ్రామానికి చెందిన తప్పేట లక్ష్మీనారాయణ (40) రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. ఆటోలో గేదేను తీసుకొని అనంతపురం వెళుతుండగా గార్లదిన్నె మండలం కనంపల్లి,రాందాస్ పేట సమీపంలో ఐచర్ వాహనం ఆటోను ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న లక్ష్మీనారాయణ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.మృతుడికి భార్య,ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఈన్నట్లు తెలుస్తోంది.కుటుంబ పెద్ద దిక్కుని కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విన్నవిస్తున్నారు.

## పాముదుర్తిలో ట్రాన్స్ ఫార్మర్ చోరీ..



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం పామదుర్తిలో ట్రాన్స్ ఫార్మర్ అర్ధరాత్రి సమయంలో దుండగులు చోరీ చేశారు. విద్యుత్ స్తంభం నుంచి ట్రాన్స్ ఫార్మర్ ను క్రిందికి దించి అందులో విలువైన పరికరాలను ఆయిల్ ను ఎత్తుకెళ్లారు. యధావిధిగా ఉదయం పొలం వద్దకు వెళ్లిన రైతులు రంగనాథ్ శ్రీనివాసులు ట్రాన్స్ఫార్మర్ లేకపోవడం సమీపంలో పరికరాలు పడి ఉండడంతో చోరీ జరిగినట్లు గుర్తించి విచారం వ్యక్తం చేశారు వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్నామని, ట్రాన్స్ ఫార్మర్ లేకపోతే విద్యుత్ సరఫరా లేక పంటలు పండించుకోలేమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చోరీ ఘటనకు సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# నాణ్యత లేని, కడదరకుంట తారు రోడ్డు నిర్మాణం

-రూ.30లక్షల నిధులను వెచ్చించినా రోడ్డు నాణ్యత మాత్రం నిల్
-క్వాలిటీ కంట్రోల్ తో బట్టబయలైన ఇంజనీర్ పర్యవేక్షణ
-పయ్యావుల ఆశయాలకు తూట్లు
-రోడ్డుకు ఇరువైపులా కంకర తేలిన వైనం





**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కడదరకుంట గ్రామనికి ప్రజా రవాణా సౌకర్యాలు నిమిత్తం రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో తారు రోడ్డు నిర్మాణనికి 30 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులకు అనుమతులు తీసుకురావడం జరిగింది. దాంతో స్థానిక ప్రజలు ఎంతగానో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎట్టకేలకు తారు రోడ్డు నిర్మాణానికి కాంట్రాక్టర్లు ముందుకు వచ్చి తారు రోడ్డు నిర్మాణాన్ని హడావుడిగా పూర్తి చేశారు. రోడ్డు నిర్మాణంలో ఎర్త్ వర్క్ చేస్తున్నప్పుడు కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా పాత కంకరను తొలగిస్తున్నట్లు చేసి అదే పాత కంకరను తారు రోడ్డుకు ఉపయోగించడం వల్ల తారు రోడ్డు పటిష్టత కాస్త లేకుండా పోయింది. ఆ రోడ్డు నిర్మాణానికి ఒక్కొక్క లేయర్ (పొర) కు ఒక్కో రకంగా ఉపయోగించాల్సిన కంకరును ఉపయోగించకుండా గతంలో తారు రోడ్డుకు వేసినటువంటి 40 ఎమ్ ఎమ్ పాత కంకరనే ఉపయోగించడం వల్ల నాణ్యత పూర్తి తగ్గిపోయింది. రెండవ లేయరు (పొర) కు వచ్చే సరికి 12 ఎమ్ ఎమ్ కంకరను పూర్తిస్థాయిలో ఉపయోగించకుండా కాంట్రాక్టర్ స్వలాభం కోసమే 12 (ఎమ్ ఎమ్) కంకర లో పూర్తిస్థాయిలో కంకర పౌడర్ ఉపయోగించడంతో నాణ్యత కాస్త తుస్సు మందిని స్థానికులు ప్రజలు వాపోయారు. మొత్తం పైన ఆఖరి లేయర్ (పొర) తారు రోడ్డు నిర్మాణానికి ( తారు, చిప్స్ ను) చిన్న కంకరతో కలిపి పలుచగా నిర్మించడంతో తారు రోడ్డు ఎంతకాలం ఉంటుందో లేదోనని బహిరంగంగా ఒకరికి ఒకరు చర్చించుకుంటున్నట్లు సమాచారం, రాష్ట్ర ఆర్థిక మంత్రి సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా రవాణా సౌకర్యాలు నిమిత్తం రోడ్డు నిర్మించాలని కలలు కన్నా మంత్రి ఆశయాలను పెడచెవిన పెట్టినట్లు అయిందని స్థానిక ప్రజలు వాపోయారు. ఇదిలా ఉండగా రోడ్డున పర్యవేక్షించాల్సిన ఆర్ అండ్ బి ఇంజనీర్ మాత్రం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడం వల్ల మమ్మలను అడిగేది ఎవరు అన్నట్టు రాత్రి 9:30 గంటల సమయంలో తారు రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పలు అనుమానాలకు తావిస్తున్నట్లు సమాచారం. అయితే పరిశీలించాల్సిన అధికారులు మాత్రం క్షేత్రస్థాయిలో లేకపోవడం వల్ల తారు రోడ్డు నిర్మాణం హెచ్చు తగ్గులుగా వేయడంతో రవాణా సౌకర్యానికి అసౌకర్యంగా తయారైంది. క్వాలిటీ కంట్రోల్ పర్యవేక్షిస్తున్న సమయంలో రోడ్ ఇంజనీర్లును స్థానిక ప్రజలు నాణ్యతలేని రోడ్డు నిర్మాణం పై ప్రశ్నించగా ఆర్ అండ్ బి ఇంజనీర్ మాత్రం నోరు మెదపకుండా మౌనంగా వెళ్లిపోవడంతో కాంట్రాక్టర్లకు వంతు పాడినట్లుగా నాణ్యత లేని తారు రోడ్డు నిర్మాణం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అని స్థానికులు వాపోయారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- సూక్ష్మసేద్య పరికరాల పంపిణీలో ప్రభుత్వ విప్ కాలవ
-223 మంది రైతులకు రూ.2.25 కోట్ల విలువ చేసే పరికరాలు పంపిణీ





**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సూక్ష్మసాగునీటి పథకం ద్వారా, నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఆన్లైన్ లో పేర్లు నమోదు చేసుకున్న 223 మంది రైతులకు మంజూరైన రూ. 2.25 కోట్ల విలువచేసే సూక్ష్మ సేద్యపరికరాలను ఆయన ఆదివారం పంపిణీ చేశారు. అలాగే వివిధ మండలాలకు మంజూరైన పరికరాలను తరలించే లారీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి బి. రఘునాథ్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత ఐదేళ్ల వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో వ్యవసాయ రంగం విధ్వంసానికి గురైందని ఆరోపించారు. జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో ఐదు ఎకరాల భూమి ఉన్న ఎస్సీ, ఎస్టీ రైతులకు 30 శాతం, మిగిలిన రైతులకు 75 శాతం సబ్సిడీతో పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి బి.రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా 4,859 మంది రైతులు 6,194.46 హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేసుకోవడానికి డ్రిప్ పరికరాల కోసం పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇందులో 1073 మంది రైతులు 1192.12 హెక్టార్ల విస్తీర్ణంలో తమ వాటాలను డిజిటల్ రూపంలో నగదు చెల్లించారని తెలిపారు. వారిలో 1004 మంది రైతులు 1128.58 హెక్టార్ల విస్తీర్ణంలో సాగుకు జిల్లా కలెక్టర్ మంజూరు చేసినట్లు తెలిపారు. అందులో రాయదుర్గం నియోజకవర్గంలో 223 మందికి మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ ఏపీడీ ఫిరోజ్ ఖాన్ తో పాటు వ్యవసాయ అనుబంధశాఖలైన హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ వన్నారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్లు హనుమంతు, గిరిమల్లప్ప, లాలెప్ప, మురడి ఎంపీటీసీ గంగాధర, నాయకులు కాలవ సన్నన్న, మారెంపల్లి ఉస్మాన్, వివిధ గ్రామాల సర్పంచ్ లు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా మంజునాథ స్వామి
# ధ్వజస్తంభ ప్రతిష్ట

-మలయాళ పండితులు బ్రహ్మశ్రీ శ్రీరంగం సరున్మోహన్ తంత్రి చేతులమీదుగా ప్రతిష్ట కార్యక్రమాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవస్థానం ముందర ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమాలు ఆదివారం గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు, కేరళ పండితులు బ్రహ్మశ్రీ శ్రీరంగం సరున్మోహన్ తంత్రి వారి అమృత హస్తాలతో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం ఏడు గంటలకు అష్ట ద్రవ్య మహాగణపతి హెూమం, వాస్తు పూజ క్షేత్ర శుద్ధి, ద్వజ శుద్ధి, వాస్తు హెూమం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 5:30 నిమిషాలకు కలశపూజ, విశేష దీపారాధన భగవతి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ధ్వజ సంభ ప్రతిష్ట కార్యక్రమాల్ని తిలకించారు అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొన్నారు. అలాగే 17 తేదీ సోమవారం ఉదయం ఏడు గంటల 6 : 30 నిమిషాలకు మహాగణపతి హెూమం మృత్యుంజయ హెూమము మహాసుదర్శన హెూమము 9:30 కు నవగ్రహ ప్రతిష్ట 11:15 నిమిషాలకు ధ్వజస్తంభ ప్రతిష్ట, పూర్ణాహుతి మంగళహారతి వైభవంగా నిర్వహించబడును 12:30 నిమిషాలకు శ్రీ మంజునాథ స్వామి వారి అభిషేకము బ్రహ్మ కలశాభిషేకం మహా మంగళహారతి నిర్వహించబడునని మధ్యాహ్నం ఒక గంటకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపార



# మెరుగైన పాలన కోసం పరితపించిన శ్రీకృష్ణదేవరాయలు

- చరిత్రకారుడు మైనా స్వామి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు ప్రజలకు మెరుగైన పాలన అందించడం కోసం క్షేత్ర పర్యటనలు చేసినట్టు చరిత్రకారుడు మైనా స్వామి చెప్పారు. రాయలవారి 554వ జయంతి సందర్భంగాగోరంట్ల విజయనగర్ లోని శ్రీ కృష్ణదేవరాయల విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆదివారం నాడు ఆయన మాట్లాడుతూ రాజ్య రాజధాని విజయనగరం (నేటి హంపి) నుంచి రాజ్యమంతటా పర్యటించడం ద్వారా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపి గొప్ప పరిపాలనను అందించాడన్నారు. శ్రీశైలం, తిరుమల, అహెూబిలం, శ్రీకాళహస్తి, కంచి, చిదంబరం ఇలా ఎన్నోచోట్ల అతిపెద్ద గోపురాలను నిర్మించిన ఘనత కృష్ణరాయలకు దక్కుతుందని మైనా స్వామి వివరించారు. ఒక వైపు తీర్థయాత్రలు చేస్తూనే మరోవైపు ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన గొప్ప పరిపాలకుడు రాయలవారని ఆయన కొనియాడారు. నేటి పాలకులు రాయలవారి పాలనను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని చరిత్రకారుడు అభిలాషించారు.

రాయలవారి ధైర్య సాహసాలు, సాధించిన విజయాలు అనితర సాధ్యమని టిడిపి మండల కన్వీనర్ పులేరు సోమశేఖర్ పేర్కొన్నారు. రాయల స్వర్ణ యుగానికి నిదర్శనంగా ఎన్నో గుడులు, ప్రాచీన కట్టడాలు, కోటలు మనకు కనిపిస్తున్నాయని వడిగేపల్లి సర్పంచ్ నరసింహమూర్తి వివరించారు. జనసేన నాయకుడు సంతోష్, బలిజ సంక్షేమ సంఘం నాయకులు బిరే వేణుగోపాల్ రాయల్, లక్ష్మీనారాయణ, నరేంద్ర, కరుణాకర్, డాక్టర్ రవితేజ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భక్తవత్సలం, డాక్టర్ రామయ్య, ముద్దల వెంకట రాముడు, నరేంద్ర రాయల్, హరికృష్ణ, మహేష్, గాజుల వేణుగోపాల్, శ్రీరాములు, తదితరులు కార్యక్రమంలో మాట్లాడారు. బహిరంగ సభకు ముందు రాయలవారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# మార్చి 6న ఛలో విజయవాడకు తరలిరండి




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల వేతనాల చెల్లింపు,పనుల అప్పగింత,నిర్వహణ, సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్యతలు ఉండాలి, ప్రైవేట్ కంపెనీలకు,ఏజన్సీలకు అప్పజెప్పొద్దని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశంలో రాజేష్ గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అవుతున్నా ఇంతవరకు మున్సిపల్ కార్మికుల సమస్యలు ఒక్కటి కూడా పరిష్కరించలేదన్నారు.మున్సిపల్ కార్మికుల నిర్వహణ ప్రైవేటు కంపెనీలకు/ఏజెన్సీలకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆలోచనను. విరమించుకోవాలన్నారు.వేతనాలు ఇవ్వడం నిర్వహణ పూర్తిగా మున్సిపల్ శాఖ తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెరగక చాలా నష్టపోయారని వేతనాలు పెంపుకై గత సమ్మె నాటి ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచాలన్నారు, నగరాల్లో,పట్టణాల్లో జనాభా పెరిగిందని కార్మికుల సంఖ్య గత 15 సంవత్సరాల నుండి అలానే ఉందన్నారు,కావున జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచాలన్నారు,ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు,గత 15 సంవత్సరాలుగా స్కూల్ స్వీపర్లు,వాచ్మెన్ల వేతనాలు పెంచలేదని సత్వరం వీరికి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు,ఏడాదికాలంగా పెండింగ్లో ఉన్న మరణించిన లేదా రిటైర్మెంట్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలన్నారు,అవుట్సోర్సింగ్ పారిశుద్ధ్య,ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఉద్యోగ,కార్మికుల వలె ఔట్సోర్సింగ్ ఉద్యోగ,కార్మికుల రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలనిఫిబ్రవరి 17న స్థానిక కమిషనర్లకు వినతి పత్రాలు అందజేయుట,ఫిబ్రవరి 19న ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేయుట,ఫిబ్రవరి 21న మస్తర్ల వద్ద నిరసన తెలియజేసి,ఫిబ్రవరి 24న మున్సిపల్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి,ఫిబ్రవరి 28న రౌండ్ టేబుల్ సమావేశాలు,మార్చి 3న కలెక్టరేట్ ఎదుట ఆందోళనలు,మార్చి 6న ఛలో విజయవాడ కార్యక్రమాలు నిర్వహిస్తామని కార్మికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,
ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,జిల్లా కోశాధికారి వేణుగోపాల్,జిల్లా సమితి సభ్యులు ప్రసాద్,నాయకులు సాగర్,ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# 28 న ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా మహాసభలు

**-జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. మల్లికార్జున**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఏఐటీయూసీ అనుబంధ ఆటో డ్రైవర్స్ యూనియన్ అనంతపురం జిల్లా మా సభలు ఈనెల 28న నిర్వహిస్తున్నట్లు ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ మల్లికార్జున పేర్కొన్నారు. అనంతపురం రూరల్ మండలం సిండికేట్ నగర్ సమీపంలో ఆదివారం కూడేరు, కోడిమి, రాచానపల్లి ,సిండికేట్ నగర్, ఆటో డ్రైవర్ల సమావేశం జిల్లా నాయకులు దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య ఆహ్వానితులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ఆటో డ్రైవర్ల కు అమలు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు.
ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేసే విధానం ప్రైవేట్ వాళ్లకి ఇవ్వడం ద్వారా స్లాట్ బుకింగ్ మారితే మరీ మొత్తం ఫీజు కట్టాలనే నిబంధన తీసివేయలని డిమాండ్ చేశారు. లైసెన్స్ మేళా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. డ్రైవర్ల సాధికారత సంస్థ ఏర్పాటు చేసి ప్రతి ఆటో డ్రైవర్ కి 15000 రూపాయలు ఇవ్వాలని కోరారు ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడానికి ఈనెల 28న మహాసభ లను జయప్రదం చేయాలని డ్రైవర్లను కోరారు . అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.రూట్ అధ్యక్షులుగా దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా గోవిందు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఓబుల్ రెడ్డి ,ట్రెజరర్ గా రమేష్ ,సహాయ కార్యదర్శిగా శ్రీకాంత్ ,ఉపాధ్యక్షులుగా నాగేంద్ర, కార్యవర్గ సభ్యులుగా మంజు ,జాఫర్ ,వలి ,నిరంజన్, షబ్బీర్ చిన్న, వన్నూరు, స్వామి రామాంజనేయులు లను ఏకగ్రీవంగా ఎందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి కృష్ణ నాయక్, సహాయ కార్యదర్శి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత

# ఫోన్ కాల్స్‌తో జాగ్రత్త

**- సైబర్ నేరగాళ్ల తో అప్రమత్తంగా ఉండాలి..**

**- ప్రజలతో అర్బన్ సీఐ జయా నాయక్..**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానంలో జీవిస్తున్న యువతీ, యువకులు అపరిచితుల నుండి ఫోన్ కాల్స్ వస్తే జాగ్రత్త వహించాలని రాయదుర్గం సీఐ జయ నాయక్ పేర్కొన్నారు.రాయదుర్గం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సైబర్ నేరాలపై ప్రజలకు ఆదివారం అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్ట్ లో ఉన్నారని, ఉన్నత అధికారులమంటూ వీడియో కాల్స్ వస్తే ప్రజలు భయపడద్దన్నారు. ఫేక్ లోన్స్ యాప్స్ బారిన పడకుండా రుణాల కోసం ఫేక్ యాప్స్ లో రుణాలు తీసుకుంటున్నారని వ్యక్తిగతంగా రుణాలు ఇస్తామంటూ తమ ఫోటోలను అడుగుతూ మరలా ఆ ఫోటోలను మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేయడంపై జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు.ఇంటి వద్దనే పనిచేస్తూ సులువుగా డబ్బులను సంపాదించాలన్న ఆశ చూపించే ప్రకటనలు చూసి మోసపోవద్దని హెచ్చరించారు.
సోషల్ మీడియాలో బ్యాంక్ పేర్లతో, ప్రభుత్వ పథకాల పేర్లతో వచ్చే లింకులకు స్పందించకుండా జాగ్రత్తగా ఉండాలంటూ, ఏపీకే ఫైల్స్ యాప్ పై జాగ్రత్తగా ఉండాలన్నారు.అపరిచిత వ్యక్తుల నుండి మీకు కొరియర్ వచ్చిందని అందులో డ్రగ్స్ ఉన్నాయంటూ ఫేక్ కాల్స్ వస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు.స్టాక్ మార్కెట్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని అలాంటి విషయాల్లో కూడా తప్పనిసరిగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సైబర్ నేరగాల ఉచ్చులో పడిఉంటే వెంటనే ప్రభుత్వం నిర్దేశించిన 1930కు కాల్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ బాలరాజు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# కంచి సముద్రంలో కంది పంట దగ్ధం



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కంచసముద్రం గ్రామానికి చెందిన రైతు గంగిరెడ్డి తన పొలం రెండు ఎకరాలలో కంది పంట సాగు చేశాడు. చేతికొచ్చిన కంది పంటను కూలీలతో కోయించి, పంటను నూర్పిడి చేయడానికి పొలం లోనే ఎండబెట్టడం జరిగింది. ఆదివారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం తిరగడంతో సుమారు రూ. 95 వేలు నష్టం వాటి లిందని రైతు వాపో యారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమను ఆదుకోవాలని రైతు వేడుకోవడం జరిగింది.

# ఉచిత వైద్య శిబిరానికి స్పందన



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా మహాలక్ష్మి ప్రథమ చికిత్స కేంద్రం, మా మెడికల్ స్టోర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఓడీసీ , అమడగూరు మండలాలకు చెందిన దాదాపు 90 మంది రోగులకు వైద్య శిబిరంలో పలు వ్యాధులకు వైద్యులు చికిత్సలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో కర్ణాటక రాష్ట్రం కోలార్ కు చెందిన వైద్యులు డాక్టర్ అనసూయ, డాక్టర్ మిథున్ డాక్టర్ సాయి కుమార్, మహాలక్ష్మి ప్రథమ చికిత్స కేంద్రం అంబరీష్ నాయుడు, మా మెడికల్ ఫిరోజ్ హెల్పింగ్ హాండ్స్ తలబా సభ్యులు ఆరిఫ్, ఆసిఫ్, వసీం, అచ్చా మియా, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశంలో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్** :మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదివారం మండలంలోని చల్లా వారి పల్లి లో రాఘవేందర్ రెడ్డి నూతనంగా నిర్మించిన గృహప్రవేశం లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు పలకరించి అలాగే నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. అనంతరం నారప్ప గారి పల్లి వద్ద వెలసిన మల్లురమ్మ తల్లి దేవాలయం వద్ద, అమడగూరు మండలానికి చెందిన ఎంపీటీసీ సురేందర్ రెడ్డి మనవరాలు కేశఖండన కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఆయన వెంట జడ్పిటిసి కుర్లి దామోదర్ రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, ఆనంద్ రెడ్డి, తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, వ్యక్తిగత కార్యదర్శి హరినాథ్ రెడ్డి ఉన్నారు.

# పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి..

**-పక్కాగృహలు ప్రభుత్వం నిర్మించాలి.**




**తనకల్లు,మేజర్ న్యూస్** :శ్రీ సత్యసాయి జిల్లా సిపిఐ జిల్లా సమితి వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు మేరకు పేదలకు ఇంటి స్థలాలు పక్కా గృహాలు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయాలని తనకల్లు మండల సిపిఐ కార్యదర్శి రెడ్డెప్ప ఆధ్వ ర్యంలో తనకల్లు మండలం లో అర్జీలు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప మాట్లాడుతూగ్రామాలలో చాలామంది పేదలు స్థలాలు లేక ఇంటి నిర్మాణానికి లబ్ధిదారుల దగ్గర నగదు లేక ప్రభుత్వం ఇచ్చే నగదు మొత్తం సరిపోక, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ప్రకారం కాపురాలకు అనుగుణంగా ఉండే స్థలాలు ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు కానీ ప్రైవేటు స్థలాలు కానీ గుర్తించి వారికి స్థలాలు ఇచ్చి ప్రభుత్వం గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కంకర ,సిమెంట్ ,ఇనుము వస్తువులు ఉచితంగా అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరసింహ, అశోక్ , అంజన్ బాబు, తంబళ్లపల్లె నియోజకవర్గ సిపిఐ నాయకులు అంజినప్ప, కదిరి సిపిఐ నాయకులు శీను, కుల్లాయప్ప, తనకల్లు సిపిఐ నాయకులు నరసింహులు, ఆనంద్, రవి నాయక్, రవి మహిళలు మంజులమ్మ, గంగులమ్మ, ధరణి, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.





# 47రోజుల్లోనే.. 23వేల ఓట్ల మెజార్టీతో నిన్ను ఓడించా..

## మాజీ ఎమ్మెల్యే అనంత, మేయర్ వసీంలకు ఎమ్మెల్యే దగ్గుపాటి కౌంటర్

**అనంతపురంలో వైసీపీకి మరో బిగ్ షాక్**

**22వ డివిజన్ కు చెందిన కట్టుబడి బాబాజీ 500మందితో పార్టీలో చేరిక**

**జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో చేరిక**

**వైసీపీ మైనార్టీలను పూర్తిగా విస్మరించిందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** నియోజకవర్గంలోకి వచ్చిన 47 రోజుల్లోనే 23 వేల ఓట్ల మెజారిటీతో మిమ్మల్ని ఓడించానని అయినా మీ తీరులో మార్పు రాలేదంటూ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ వసీంకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కౌంటర్ ఇచ్చారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వైసీపీకి మరో బిగ్ షాక్ తగిలింది. 22వ డివిజన్ కు చెందిన మైనార్టీ నాయకుడు కట్టుబడి బాబాజీ 500 మందితో తెలుగుదేశం పార్టీలో చేరారు. నగరంలోని హౌసింగ్ బోర్డ్ లో ఉన్న ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కట్టుబడి బాబాజీ, అడ్వకేట్ ఇసాక్ లుతో పాటు 500 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి, మంత్రి నారా లోకేష్ కార్యకర్తలకు ఇస్తున్న ప్రాధాన్యత చూసి తెలుగుదేశం పార్టీలోకి చాలామంది వస్తున్నారని అన్నారు. కోటి సభ్యత్వాలతో మంత్రి లోకేష్ దేశంలోనే ఒక రికార్డ్ సృష్టించారన్నారు. తనకి మైనార్టీ సోదరులు అంటే ప్రత్యేకమైన అభిమానం అని ఇప్పటికే ఎంతోమంది మైనార్టీలు తన వెంట రావడం సంతోషంగా ఉందన్నారు. కట్టుబడి బాబాజీ గత మున్సిపల్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి వెయ్యికి పైగా ఓట్లు సాధించడం అన్నది సాధారణ విషయం కాదన్నారు. గతంలో వైసీపీకి నమ్మకంగా పనిచేసిన ఆయనకు అన్యాయం జరగడం బాధాకరమన్నారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి సన్నిహితంగా ఉన్న ఇసాక్ కూడా పార్టీలో చేరడం చూస్తే.. వైసీపీలో ఏ ఒక్క కార్యకర్తకు సరైన న్యాయం జరగడం లేదన్నది స్పష్టంగా అర్థమవుతోందన్నారు. నగరంలో 120 మసీదులు ఉన్నాయని వైసీపీ ప్రభుత్వంలో కనీసం ఒక్క మసీదు అభివృద్ధికి కూడా రూపాయి ఇచ్చిన పాపాన పోలేదన్నారు. వచ్చే రంజాన్ మాసంలోపు మసీదులకు సున్నంతో పాటు ఇతర మరమ్మత్తులకు ప్రభుత్వం నుంచి నిధులు వచ్చేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. గత తెలుగుదేశం పార్టీలో రంజాన్ తోఫాతో పాటు, దుల్హన్ పథకం, మైనార్టీలకు బ్యాంకు లోన్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇవన్నీ వైసిపి ప్రభుత్వం లో ఒక్కటి కూడా రాలేదన్నారు. ఇప్పుడు తాజాగా కూటమి ప్రభుత్వం మైనారిటీలకు రుణాలు ఇస్తున్నామని వీటి కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతపురం నగర మేయర్ వసీం తన అంకుల్ మాటలు విని ఏది పడితే అది మాట్లాడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. గతంలో మీలో ఎవరైనా మీ ఇంటికి మీ ఎమ్మెల్యే వంటి కార్యక్రమాలు ఎప్పుడైనా చేశారా అని ప్రశ్నించారు. తాను కాలనీలో పర్యటిస్తున్నప్పుడు మీ వద్దకు ఎవరైనా గతంలో ఇలా వచ్చారా అంటే ప్రజలు ఎవరు రాలేదని చెబుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు మేయర్, కార్పొరేటర్లు గతంలో ఎప్పుడైనా ఇలా జనంలో తిరిగారా అని నిలదీశారు. మీరు ఏం చేయలేదు కాబట్టే ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెటారని.. తనపై నమ్మకంతో 23 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలిపించారని అందుకే వారి కోసం చిత్తశుద్ధిగా పనిచేస్తున్నట్లు వివరించారు. అభివృద్ధికి సహకరించే విధంగా ఏవైనా సూచనలు చేస్తే తీసుకుంటామని అలా కాకుండా ప్రెస్ మీట్ లు పెట్టి అనవసరంగా మాట్లాడితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. మరోవైపు పార్టీలో చేరిన కట్టుబడి బాబాజీ మాట్లాడుతూ వైసిపిలో తాను చాలా నష్టపోయానని.. ఆ పార్టీ నాయకులు నమ్మించి మోసం చేశారని అన్నారు. అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేస్తున్న అభివృద్ధి, ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ లు కార్యకర్తల సంక్షేమం కోసం చేస్తున్న అభివృద్ధి చూసి తాను టిడిపిలోకి చేరుతున్నట్లు కట్టుబడి బాబాజీ తెలిపారు. టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు రమేష్, మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ గౌస్ జిరాయతి మొద్దీన్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, కార్పొరేటర్ జనబళం బాబా ఫకృద్దీన్, చంద్రదండు రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాష్ నాయుడు, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జె.ఎమ్. భాష, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, టీడీపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, డిస్కో బాబు, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, టిడిపి నాయకులు గోపాల్ గౌడ్, జోగీ రాజేంద్ర, శ్రీదర్ రాయల్, చేపల హరి, వేలూరు మారుతి నాయుడు, మధుసూధన్ గౌడ్, సద్దల చెన్నప్ప, వెంకటేశ్వర రెడ్డి, నెట్టెం బాలకృష్ణ, మహిళా నాయకురాలు జైనుబ్బి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## పీఎం మోదీని విమర్శించే నైతిక హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదు..బిజేపి ప్రభాకర్ రెడ్డి



**నార్పల,మేజర్ న్యూస్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కులంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు బిజెపి నార్పల మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి గట్టిగా బదులిచ్చారు.ప్రధాని మోదీ కులం గురించి మాట్లాడే ముందు, మొదట రాహుల్ గాంధీ కులం ఏమిటో రేవంత్ రెడ్డి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన వారంతా కాలగర్భంలో కలిసిపోయారని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి మాటల్లో చేతకాని తనం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని విమర్శించారు.కుల గణనలో పాల్గొనని వారిని సామాజిక బహిష్కరణ చేయాలని కొందరు అంటున్నారని అలా చెప్పడానికి రేవంత్ రెడ్డి ఎవరని అన్నారు. ఉచిత హామీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన మీరు మోదీ కులం గురించి మాట్లాడే హక్కు లేదన్నారు.పీఎం మోదీ క్యాబినెట్లో 17 మంది బీసీ మంత్రులు ఉన్నారని,సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్లో ఇద్దరే బీసీ మంత్రులు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. ఏదైనా మాట్లాడే ముందు ఆలోచించు కోవాలని హితవు పలికారు. 1994 లో గుజరాత్ లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే మోదీ కులం ఓసీ నుండి బీసీ గా మారిందని అన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణం లో బలిజ సామాజిక వర్గం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బలిజ కమిటీ సభ్యులు శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి వినాయక సర్కిల్ మీదుగా పాత బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పాలాభిషేకం, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో బలిజ సంఘం అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి కోదండ సత్యనారాయణ ,గౌరవ అధ్యక్షులు పూజారి శివప్రసాద్, పసుపులేటి విజయకుమార్,ఎద్దుల పవన్ కుమార్, బండి విక్రమ్,గాజుల సత్యన్నారాయణ, జకాతి కృష్ణమూర్తి, రాచేపల్లి శివ, కసందుల ధనుంజయ, కసందుల కుమార్, వెంకటస్వామి, గువ్వల ఎర్రిస్వామి, పసుపులేటి రామాంజనేయులు, నరసింహులు పాల్గొన్నారు.

# ప్రైవేటు అంబులెన్స్ దందాకు అడ్డుకట్ట వేసేదెవరు..?

**అడిగినంత ఇవ్వాల్సిందే.....**

**కళ్యాణదుర్గం కు 6,500 ఇవ్వాల్సిందే**

**ఈ మాఫియాకు చెక్ పెట్టేది ఎవరు...?**

**అనంతలో ఆంబులెన్స్ దందా....**




**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద అంబులెన్స్ నిర్వాహకుల ఆగడాలకు అడ్డుకట్ట వేసేదెవరు. ఇస్తాను సారంగా రేట్లు పెంచి పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. గతంలో ఈ అంశానికి సంబంధించి తీవ్రమైన ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో చూసి చూడకుండా వ్యవహరించిన ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగా వారి వ్యవహారం మరింత అద్వాన్నంగా తయారైంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అధిక శాతం పేద ప్రజలు వస్తుంటారు. జిల్లా కేంద్రంలోని వివిధ ఆసుపత్రుల నుంచి ఇతర ప్రాంతాలకు తరలించే బాడుగ కంటే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నుంచి తరలించే బాడుగ అధిక సంఖ్యలో ఉండడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఏకంగా ఎలాంటి ప్రభుత్వ అధికారుల నిబంధనల ప్రకారం రేట్లను నిర్దేశించారు తదితర అంశాలను పరిగణలోకి తీసుకోకుండా ఇష్టానుసారంగా రేట్లను నిర్దేశించి పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. నగరంలో ఏ ఆసుపత్రికి తరలించాలన్న 1500 నుంచి 2000 వరకు వసూలు చేస్తున్నారు. తాము చెప్పిందే రేటు అన్నట్లుగా వారు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఎదుట ఇంత వ్యవహారం కొనసాగుతున్న అధికారులు మాత్రం వాటిపై కనీస చర్యలు తీసుకోవడం లేదు.

అనంతపురం నగరంలో కొందరు ప్రైవేట్ అంబులెన్స్ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా దందా నడిపిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నా యి..అనంతపురం సర్వజన ఆసుపత్రికి చికిత్స కోసం ఎక్కువగా పేదలే వస్తుంటారు. ఇలా వచ్చే రోగులు ఎవరైనా మృతి చెందితే.. ఆ మృతదేహాన్ని స్వస్థలానికి తరలించేందుకు ప్రైవేటు అంబులెన్స్ నిర్వాహకులు చెప్పిందే ధర అవుతోంది. వారు అడిగినంత ఇవ్వకపోతే మరో వాహనంలో కూడా తరలించకుండా చేస్తున్నారు. కాదు కూడదు అంటే అడ్డుకొని గొడవలకు దిగుతున్నారనీ సంబంధిత బాధితులు వాపోతున్నారు.దీంతో అడిగినంత ఇచ్చుకొని మృతదేహాలను స్వస్థలాలకు తరలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.....




**కళ్యాణదుర్గం కు 6,500..! :** శుక్రవారం నాడు రాత్రి కళ్యాణదుర్గం పిల్లలపల్లి కి చెందిన ఓ రైతు అనారోగ్య రీత్యా మృతి చెందడు ...ఆ రైతు కు ముగ్గురు ఆడ సంతానమే అనంతపురం సర్వజన ఆసుపత్రి నుంచి తన స్వగ్రామానికి తరలించడానికి అంబులెన్స్ కావాలని కోరగా .. అందుకు వారు రూ .6500 ఇస్తేనే అంబులెన్స్ వస్తుందని ఇక్కడ ఇదే రూల్ అని సదురు ఆంబులెన్స్ నిర్వాహకుడు చెప్పడంతో ఏమి చేయలో తోచని పరిస్థితిలో కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆ ముగ్గురు ఆడపిల్లలు.... అక్కడున్న వారి బంధువులు కొందరు కలగజేసుకుని అంత డబ్బు ఇచ్చుకోలేరు అని చెప్పిన ససేమిరా ఒప్పుకోలేదని తెలిపారు.... ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రి పెద్దలు వీటిపై దృష్టి సారించి ప్రైవేట్ అంబులెన్స్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని జిల్లాలోని బాధితులు కోరుతున్నారు.

## పదో తరగతి పరీక్షలకు...
# ప్రణాళిక బద్ధంగా సిద్ధం కావాలి

### విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టేందుకే మోడల్ పరీక్ష



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పదో తరగతి పరీక్షలకు ఉన్న సమయాన్ని వృధా చేయకుండా విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని ఉరవకొండ ఎస్సై జనార్దన్ నాయుడు తెలిపారు. ఆదివారం ఎస్.కె ఉన్నత పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యదర్శి చందు పదో తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉరవకొండ ఎస్సై జనార్దన్ నాయుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతు రాయుడు, కుల్లాయి స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు అంటే భయం పోగొట్టేందుకే మోడల్ పరీక్ష జరుపుతున్నట్లు నియోజకవర్గ కార్యదర్శి చందు తెలిపారు. ఎస్సై జనార్దన్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థి దశలో పదో తరగతి చాలా కీలకం అన్నారు. ఇందులో ఉత్తీర్ణులైతేనే ఉన్నత విద్య, ఉద్యోగాలకు అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. పబ్లిక్ పరీక్షలు అనగానే విద్యార్థులకు భయం పుట్టుకొస్తుందని, విద్యార్థుల్లో మనోధైర్యం నింపాలనే ఆకాంక్షతో ఏఐఎస్ఎఫ్ పదో తరగతి మోడల్ పరీక్ష నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఉపాధ్యాయులు తరగతి గదుల్లో బోధించిన పాఠ్యాంశాలను ప్రణాళిక బద్ధంగా, ఏకాగ్రతతో చదువుకుంటే విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఉత్తీర్ణత సాధించడం సులభమేనని విద్యార్థుల్లో ప్రోత్సాహం కల్పించారు. విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పదో తరగతి మోడల్ పరీక్ష రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రణాళిక బద్ధంగా చదువుకొని పబ్లిక్ పరీక్షలకు సిద్ధం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్సై జనార్దన్ నాయుడు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులతో కలిసి పదో తరగతి మోడల్ పరీక్షా పత్రాలను విడుదల చేశారు. మోడల్ పరీక్షకు విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, కోశాధికారి ఆంజనేయులు, రాజేష్, రాజు, అఖిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రబ్బానియా మదరసా వార్షికోత్సవం



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కాలేజ్ రోడ్ జెండామాను వీధిలో ఉన్న మదరసా రబ్బాని యా వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యదర్శి హాజీ అత్తార్ మహబూబ్ బాషా అధ్యక్షతన నిర్వహించిన ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి మౌలానా అబ్దుల్ వహాబ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అత్తార్ మహబూబ్ బాషా మాట్లాడుతూ రబ్బాని యా మదరసా దాదాపు 20 సంవత్సరాల నుండి నడుస్తున్నదని, ప్రతి సంవత్సరం ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థు లు ఇక్కడ ఖుర్ఆన్ పఠనం నేర్చుకుంటున్నారు.ప్రతి సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నామన్నారు. విద్యార్థుల కు ఖుర్ఆన్ పఠనం తో పాటు, ఇతరులతో ప్రేమానురాగాలతో సవ్యంగా కలిసి మెలిసి ఉండడం, అన్యమతాలను గౌరవిస్తూ పెద్దలను గౌరవిం చడం, తదితర అంశాలను భోధిస్తున్నారన్నారు. మౌలానా అబ్దుల్ వహాబ్ మాట్లాడుతూ మదరసాలు అంటే కేవలం ధార్మిక సంస్థలే కావనీ, పిల్లలకు మంచి నడవడిక, పెద్దల పట్ల గౌరవం, ఇతరులతో కలిసి మెలిసి సుఖ సంతోషాలతో ఎలా జీవించాలన్న విషయాలు నేర్పిస్తారన్నారు. ఒక విద్యార్థి ప్రతి రోజూ తను చదువు కొనే పుస్తకాలను సహజం గా తన వీపున వేసుకొని పాఠశాలకు కళాశాలలకు వెళ్లి ప్రయోజకు డై డబ్బులు సంపాదించ వచ్చు కానీ ప్రళయ దినాన అల్లాహ్ సన్నిధిలో శూన్యమై పోతాడు. అదే మదర సా విద్యార్థి తాను చదివే ఖుర్ఆన్ గ్రంథాన్ని తన హృద యాన్ని హత్తుకుని పవిత్ర ఖుర్ఆన్ శ్లోకాల వాటి సారాంశాన్ని తన హృదయంలో దాచుకుంటాడు. ప్రళయ దినాన తాను సంపాదించిన పుణ్యంతో... తనతో పాటు తన తల్లిదండ్రులు, తన వారినందరినీ స్వర్గా నికి తీసుకుని వెళతారన్నారు. ప్రతిభ కనబరచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అబ్బాయి లకు బట్టలు, అమ్మా. యిలకు "నఖాబ్" అందించారు. ఈ కార్యక్రమంలో మదరసా అద్యక్షులు జాఫర్ సాదిక్, కోశాధికారి పి. అజీం ఖాన్, ఉప కార్యదర్శి అన్వర్ బాషా, కౌన్సిలర్ బీబిజాన్, నాయకులు ఎస్.కె వలి, హాఫీజ్, అహ్మద్హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెకు సిద్ధమైన

### నీలకంఠాపురం శ్రీరామ్ రెడ్డి వాటర్ సప్లై వర్కర్ యూనియన్



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 18 నుండి నీలకంఠాపురం శ్రీ రామ్ రెడ్డి వాటర్ సప్లై స్కీం కార్మికులు సమ్మె లో కి వెళ్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పిఏబిఆర్ డ్యాంలో ఆదివారం సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఓబుల్ సమక్షంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ నీలకంఠాపురం శ్రీరామ్ రెడ్డి వాటర్ సప్లై స్కీం ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలలో పీఏబీఆర్ కళ్యాణదుర్గం, రాయదుర్గం, బెలుగుప్ప, పరిగి, హిందూపురం, మడకశిర డివిజన్లో 850 గ్రామాలకు త్రాగునీరు అందిస్తున్నారు. కరోనా సందర్భంలో కూడా తాగునీరు నిరంతరంగా అందించిన ఘనత కార్మికులదే కానీ ఈ స్కీం లో పనిచేస్తున్న కార్మికులకు మాత్రం ఆరు నెలల బకాయి వేతనాలు 30 నెలలుగా పిఎఫ్ చెల్లించలేదు. ఈ సందర్భంలో కుటుంబ భారం మోయడం కష్టార్జితంగా మారింది. లైన్ పై పని చేసే కార్మికులు లైన్మెన్లు ఫిట్టర్లు ఇతర కార్మికులకు బండిలో వెళ్ళటానికి పెట్రోలు డబ్బులు లేక వివిధ రకాలగా అప్పులు చేసి జీవనం సాగిస్తున్నాం పిల్లల చదువులు కుటుంబ పోషణ జరగడమే చాలా కష్టంగా ఉన్నది విధి లేని పరిస్థితులలో శ్రీరామ్ రెడ్డి వాటర్ సప్లై కార్మికులు 17-02-2025 తేదీన 0:00 అవర్స్ నుండి కార్మికులందరూ సమ్మెలోకి వెళ్తున్నాం అని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలలో 14 సంవత్సరాల క్రితం నిర్లోల్పిన వాటర్ స్టెప్లే స్కీం ద్వారా పరిశుభ్రమైన త్రాగునీరు 10లక్షల మంది ప్రజలకు అందించాలని లక్ష్యంతో ఏర్పడినది. ఈ స్కీము రాజకీయ కారణాలతో భాగాలుగా విడగొట్టడం జరిగినది ప్రస్తుతం ఈ స్కీమును నలుగురు కాంట్రాక్టర్లు నిర్వహిస్తున్నారు. కార్మికులు జీతాలు అడిగితే గత సెప్టెంబర్ వరకు అగ్రిమెంటు ముగిసినది కొత్త అగ్రిమెంటు జరగలేదు. అందువల్ల మేము జీతాలు వేయలేమని చెబుతున్నారు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మాత్రం ప్రభుత్వం నుండి నిధులు రానందున కార్మికులకు బకాయిలు ఇవ్వలేమని చెబుతున్నారు. నీలకంఠాపురం శ్రీరామ్ రెడ్డి వాటర్ సప్లై లో సుమారుగా 14 సంవత్సరాలుగా పనిచేస్తున్నాము ప్రభుత్వాలు మారుతున్నాయి గానీ, ఏ ప్రభుత్వం గానీ వాటర్ స్కీం లో పనిచేస్తున్న కార్మికులను గుర్తించడం లేదు. ఆరు నెలలుగా బకాయి వేతనాలు లేక 30 నెలలు పిఎఫ్ చెల్లించలేదు. కార్మికులకు వేతనాలు అందాలంటే సమ్మె చేయాలి గతం వైయస్సార్ గవర్నమెంట్లో చాలాసార్లు సమ్మెలో చేసినాము సమ్మె చేస్తేనే వేతనాలు అందుతున్నాయి. కనీసం ఈ గవర్నమెంట్ లో అయినా సకాలంలో మాకు వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ తెలుగుదేశం గవర్నమెంట్ లోనైనా వాటర్ సప్లై కార్మికులను గుర్తించి వాటర్ సప్లై లో పనిచేస్తున్న కార్మికులందరినీ కాంట్రాక్టర్ విధానం రద్దు చేసి కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎర్రి స్వామి, మాజీ అధ్యక్షులు నాగరాజు, రవి, కాసిం, కొండారెడ్డి, ఈశ్వర సత్తి శ్రీనివాసులు కార్మికులు పాల్గొనడం జరిగినది.

## మందు బాబులకు
# అడ్డాగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతం

### భయబ్రాంతులకు గురవుతున్న రోగులు స్థానికులు

### తక్షణ చర్యలు చేపట్టాలంటున్న నార్పల మండల వాసులు



**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతంలోని పరిసర ప్రాం తాలు మందు బాబుల కు అడ్డగా మారుతున్నాయని దీంతో చికిత్స కోసం ఆసు పత్రికి వచ్చే రోగులు,వారి కుటుంబ సభ్యులు మరియు స్థానిక నివాస ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడటంతో పాటు భయబ్రాంతులకు గురవుతున్నారు. ప్రతిరోజూ ఆసుపత్రి ఆవరణలో చెట్ల కింద మందుబాబులు గుంపులుగా కూర్చొని మద్యం సేవిస్తూ,ఆసుపత్రి శుభ్రతను దెబ్బతీస్తూ, అక్కడికి వచ్చే రోగులకు అసౌకర్యం కలిగిస్తున్నారని ఈ విషయాలు కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సంబంధిత శాఖ అధికారులు కానీ పోలీస్ శాఖ వారు కానీ స్పందించక పోవడం దురదృష్టకరమని నార్పల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మందు బాలుల తీరుతో మహిళలు, వృద్ధులు ఆసుపత్రికి రావాలంటే భయపడే పరిస్థితి ఏర్పడింది.స్థానికులు మందుబాబుల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా,ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని పలు ఆరోణలు వస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని నార్పల మండల ప్రజలు కోరుతున్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ పరీక్ష



### విద్యార్థులలో భయం వెళ్లగొట్టేందుకు మోడల్ పరీక్ష

**కనేకల్లు, మేజర్ న్యూస్ :**

పదవ తరగతి మోడల్ పరీక్ష పేపరును ఏఐఎస్ఎఫ్ నాయకులు ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతు నాయుడు, కుల్లాయిస్వామి విడుదల చేశారు. కనేకల్ మండలం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాయదుర్గం నియోజకవర్గం కనేకల్ మండలంలో 10వ తరగతి మోడల్ పరీక్షకు 500 మంది పరీక్షకు హాజరయ్యారు. పదవ తరగతి మోడల్ పరీక్ష క్యూస్షన్ పేపర్ ఏఐఎస్ఎఫ్ నాయకులు విడుదల చేశారు. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతు రాయుడు కుల్లాయి స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి మోడల్ పరీక్ష ను రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులలో భయం వెళ్ళగొట్టేందుకు పబ్లిక్ పరీక్షల కంటే ముందు నిర్వహించడం జరుగుతా ఉంది అన్నారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు వెళు తున్న విద్యార్థులు చాలామందిలో భయం వెంటాడుతూ ఉంటుంది ఆ భయాన్ని పోగొట్టి విద్యార్థులు పరీక్షలను ఫ్రీగా రాసే విధంగా ముందస్తుగా ఇలాంటి పదవ తరగతి మోడల్ పరీక్షలు పెట్టడం వలన విద్యార్థులలో భయం వెళ్లిపోతుందని తెలిపారు. ఇప్పుడున్న విద్యార్థులే రేపటి సమాజాన్ని మార్చే పౌరులుగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమాజాన్ని మార్చే శక్తి కేవలం విద్యార్థులకు మాత్రమే ఉందని తెలిపారు. ఈ సమాజాన్ని ఒక విద్యార్థి మార్చగలడు, ఈ సమాజాన్ని ఒక పెన్ను మార్చగలదు ఈ సమాజాన్ని ఒక పుస్తకం మార్చగలదు ఈ సమాజాన్ని ఒక టీచర్ మార్చగలడు అని గతంలో మేధావులు చాలా మంది చెప్పేవారన్నారు. ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు కూడా ప్రస్తుత విద్యాభ్యాసంలోనే చదువుతోపాటు ఈ సమాజంలో జరుగుతున్న అవినీతిని కూడా ఏదైనా తప్పులు కానీ మనం ప్రశ్నించడం నేర్చుకోవాలని పిలుపునిచ్చారు.

2025 లో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం మన జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక విద్యార్థులు కూడా 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎటువంటి భయం లేకుండా ప్రశాంతంగా రాయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాయదుర్గం నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు శశి కుమార్, నాయకులు రాజు, అఖిల్, యుహన్ తదితరులు పాల్గొన్నారు.





**అనాథ వృద్ధులకు**

# ఆశ్రయం కల్పిస్తున్న చెన్నకేశవ వృద్ధాశ్రమం

**కష్టమైనా నష్టమైనా వృద్ధులకు సేవ చేయడమే తమ లక్ష్యం**

**వృద్ధాశ్రమ నిర్వహణకు దాతలు ఎవరైనా సహాయం చేయగలరు**

**నార్పల,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండలం కురగానిపల్లిలో అనాథ వృద్ధులకు, మతి స్థిమితం లేని వారికి ఆశ్రయం కల్పిస్తున్నది చెన్నకేశవ వృద్ధాశ్రమం.అతి గతి లేక రోడ్లపై తిరుగుతూ తినడానికి తిండి లేక కట్టుకోవడానికి బట్టలు లేక తీవ్రమైన దుర్భర పరిస్థితులలో ఉన్న వృద్ధులను చేరదీస్తూ వృద్ధాశ్రమానికి తీసుకువచ్చి వారికి బట్టలు ఇవ్వడంతో పాటు ఆశ్రయం కల్పించి వారికి ఆకలిని తీరుస్తున్నది వృద్ధాశ్రమం.ఈ వృద్ధాశ్రమాన్ని స్రవంతి చంద్రశేఖర్ రెడ్డి లు 2021 మార్చిలో వారి కుమారుడు చెన్నకేశవరెడ్డి పేరు మీద చెన్నకేశవ వృద్ధాశ్రమంగా పేరు పెట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్రవంతి రెడ్డి మాట్లాడుతూ తాము వృద్ధాశ్రమం స్థాపించేటప్పుడు తమ కుటుంబ సభ్యులు కూడా ఒప్పుకోలేదని అయితే ఏదో తనకు చేతనైనంత ఒకరు,ఇద్దరినైనా చేరదీయాలన్నదే తన లక్ష్యం అని ఇంట్లో వారిని ఒప్పించి వృద్ధాశ్రమం స్థాపించామని తెలియజేశారు. అయితే వృద్ధాశ్రమం స్థాపించిన 2 సంవత్సరాలు తీవ్ర కష్టాలను పడినట్లు తెలియజేశారు. తమది కూడా సాధారణ రైతు కుటుంబమని వృద్ధాశ్రమం కోసం తన బంగారును కూడా తాకట్టు పెట్టి వృద్ధులకు సేవ చేశానని తెలిపారు. వృద్ధుల కోసం ఆశ్రమం రేకుల షెడ్డు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.వృద్ధాశ్రమానకు నెలకు దాదాపు 40వేల నుంచి 50 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని తాము 15 వేల వరకు ఖర్చు పెట్టగలమని ఇంకా ఎవరైనా దాతలు ఉంటే సహకరించాలని కోరారు.ఇప్పుడు దాదాపుగా 11 మంది పైగా ఆశ్రమంలో ఉన్నారని తెలియజేశారు. చివరి దశలో ఉన్న వృద్ధులను చేరదీయడంతో ఇక్కడ దాదాపు 40 మంది వృద్ధులు మృతి చెందారని వారికి అంత్యక్రియలు కూడా ఆశ్రమం తరపునే చేశామని తెలియజేశారు. పిల్లలు తమ తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని లేకపోతే వారి పిల్లలు కూడా వారు తల్లిదండ్రులను చూసుకున్న విధంగానే చూసుకునే అవకాశం ఉందని తెలియజేశారు.

**ప్రభుత్వం స్పందిస్తే మరింత మంది వృద్ధులకు సేవ చేస్తాం...**

చెన్నకేశవ వృద్ధాశ్రమం నార్పల మండలంలో ఓ మారుమూల ప్రాంతం కురగానిపల్లిలో ఉందని అయితే ప్రభుత్వం స్పందించి నార్పల మండల కేంద్రానికి సమీపంలో స్థలం కేటాయించి వసతి కల్పిస్తే ఎంతో బాగుంటుందని తాము కూడా మరింత మంది వృద్ధులకు సేవ చేసుకునే అవకాశం వుంటుందని వృద్ధాశ్రమం నిర్వాహకులు తెలియజేశారు. దాతలు ఎవరైనా సహాయ,సహకారాలు అందిస్తే నార్పల మండల కేంద్ర పరిసర ప్రాంతంలో వృద్ధాశ్రమం ఏర్పాటు చేసుకుంటే చాలా అణువుగా ఉంటుందని దాతలు ఎవరైనా సహాయం చేయగలరని తెలియజేశారు.నార్పలకు సమీపంలో వుంటే వృద్ధులకు అరోగ్య సమస్యలున్నప్పుడు వైద్యంకోసం ఆసుపత్రికి తీసుక వెళ్ళడానికి అణువుగా వుంటుందని,ఎవరైనా పుట్టినరోజు, పెళ్ళిరోజు, శుభకార్యక్రమాలకు ఆశ్రమంలో అన్నదానం చేయడానికి దాతలు వస్తారని తెలియజేశారు.

**దాతలు సహకరించండి...**చెన్నకేశవ అనాథ వృద్ధాశ్రమం స్రవంతి రెడ్డి కురగానిపల్లి నార్పల మండలం అనంతపురం జిల్లా సెల్ 9440078040, యాక్సిస్ బ్యాంక్ నెంబర్ 9210200279885 అకౌంట్ నంబర్ కు సహాయం చేయగలరు.వృద్ధాశ్రమంను చూసి మరింత మంది సేవను అలవరుచు కోవాలని వారు కోరుతున్నారు.



**జన్మదినం సందర్భంగా**

# పండ్లు, పాలు బ్రెడ్లు, పంపిణీ

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త లగడపాటి రాజగోపాల్ జన్మదిన సందర్భంగా, ఆదివారం రోగులకు, పేదలకు ,పండ్లు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. స్నేహలత ఫౌండేషన్ చైర్మన్ తలమర్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎదురుగా ఆదివారం పేదలకు,రోగులకు పండ్లు పాలు బ్రెడ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తలమర్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ పారిశ్రామికవేత్తగా లగడపాటి రాజగోపాల్ అనేక పరిశ్రమలు స్థాపించి ఎంతోమంది నిరుద్యోగుల కు ఉపాధి అవకాశాలు కల్పించారని ఆయనతో ఉన్న సాహిత్యాన్ని ఆయన సేవలను ప్రశంసించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల నుంచి స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి తో పాటుగా పాదయాత్రలో 2003 ఏప్రిల్ 9 నుంచి జూన్ 20 వరకు పాదయాత్రలో ఇచ్చాపురం వరకు సంఘీభావం గా నడిచామని ఆయన గుర్తు చేసుకున్నారు. స్నేహలత ఫౌండేషన్ ట్రస్టు ద్వారా అనేక మంది పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించనున్నామని, అంతే కాక సామాజిక కార్యక్రమాలు ఎన్నో చేపట్టనున్నట్లు తెలిపారు.

# ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ప్రత్యామ్నాయ విధానాలపై సదస్సు




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సిపిఐ కార్యాలయంలో కేంద్ర బడ్జెట్ లో ఏపీకి రైతులకు, వ్యవసాయ కూలీలకు, విద్యకు, వైద్యానికి, అసంఘటిత కార్మిక రంగానికి, మొదలగు వారికి బడ్జెట్ కేటాయింపులు స్థానం ఇవ్వలేదని, వారి కోసం క్షేత్రస్థాయిలో వామపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్క ప్రజానీకానికి చేరే విధంగా ప్రచారం చేయాలని ఈ సదస్సు సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జగదీష్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు గోవిందు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు సురేష్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఎం డివిజనల్ నాయకులు భజంత్రీ శ్రీనివాసులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమ వేదిక పై సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహేష్ సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, మండల పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, రామాంజనేయులు యాదవ్, సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పట్టణ నాయకులు రామాంజనేయులు, మహిళా ఐద్వా నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# గణిత ఉపాధ్యాయుడు నారాయణ నాయక్‌కు యోగివేమన యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం అనువర్తిత గణిత శాస్త్రం పరిశోధకుడు రాజావత్ నారాయణ నాయక్ కు అనువర్తిత గణిత శాస్త్రం (అప్లైడ్ మ్యాథమెటిక్స్ ) విభాగంలో విశ్వవిద్యాలయం డాక్టరేట్ను ప్రదానం చేసింది. డాక్టర్ ఎస్ సునీత పర్యవేక్షణలో అప్లైడ్ మ్యాథమెటిక్స్ లో సిగ్నిఫికెన్స్ ఆఫ్ థర్మల్ రేడియేషన్ ఆన్ డిఫరెంట్ హైబ్రిడ్ నానో ఫ్లూయిడ్ ఫ్లోస్ ఓవర్ ఏ స్ట్రెచింగ్ సీట్ అండర్ వేరియస్ బౌండ్రి కండిషన్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ప్రొఫెసర్ కె ఎస్ వి కృష్ణారావు ప్రకటించారు. రాజావత్ నారాయణ నాయక్ రాసిన పరిశోధన వ్యాసాలు పలు అంతర్జాతీయ జనరల్స్ లో ప్రచురితమయ్యాయి. రాజావత్ నారాయణ నాయక్ అనంతపురం జిల్లా, ఆత్మకూరు మండలం, తోపుదుర్తి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్నారు. రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్‌పిఎస్), ఆర్ ఇ ఎఫ్ వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజునేతృత్వంలో, ఈయన రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఈ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. ఈయనది సత్యసాయి జిల్లా రామగిరి మండలం సుద్దకుంట పల్లి తాండ గ్రామము. ఇతను డిగ్రీ చదువుతున్న రోజులలో నుంచి ఉద్యమాలలో పాల్గొన్నారు. ఈయన (ఆర్ ఇ ఎఫ్) లో జిల్లా కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షుడుగా ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా,మూడుసార్లు జిల్లా అధ్యక్షునిగా పనిచేసి,రాష్ట్ర అధ్యక్షుడిగా ఎదిగారు. మరొకవైపు గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తూ, ఈ క్రమంలోనే ఉన్నత చదువుల మీద దృష్టి పెట్టి ప్రస్తుతం పీహెచ్ డి పూర్తి చేసుకుని యోగివేమన యూనివర్సిటీ నుంచి మ్యాథమెటిక్స్ లో డాక్టరేట్ పొందారు. ఈయన బాల్యం నుంచే గణిత శాస్త్రంలో అత్యున్నత ప్రతిభను కనబరిచారు. డాక్టరేట్ పొందిన ఈయనను వై వి యు వి సి ఆచార్య కె కృష్ణారెడ్డి , కులసచివులు ఆచార్య పి పద్మ, ప్రధానాచార్యులు ఎస్ రఘునాథ్ రెడ్డి, డీన్ సైన్సెస్ ప్రొఫెసర్ ఎ జి దాము గారు, అప్లైడ్ మ్యాథమెటిక్స్ ఆచార్యులు, ఎక్స్టర్నల్ ఎగ్జామినర్ ప్రొఫెసర్ పివి సుందరానంద, వివిధ శాఖలకు చెందిన ప్రొఫెసర్లు, సంచాలకులు, ఆర్ పి ఎస్, ఆర్ ఇ ఎఫ్ నాయకులు, ప్రజా, కుల సంఘాల నాయకులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మీడియా మిత్రులు,పరిశోధన విద్యార్థులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, విద్యార్థి సంఘాల నాయకులు, బంధువులు, విద్యార్థులు అభినందించారు.

# భక్తులకు అన్నదానం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మాఘమాసం మూడో ఆదివారం ఏటి గంగమ్మ తిరునాళ్లకు తరలివచ్చిన భక్త జనానికి శాసనమండలి సభ్యులు వై శివరామిరెడ్డి, ఆయన తనయుడు యువనేత వై భీమిరెడ్డి ఆదేశాల మేరకు వైకాపా నాయకులు ఆకుకూర నాగరాజు, ఆయన సతీమణి ఉరవకొండ గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు వనజ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన వితరణ గావించారు. పుణ్యస్నానాలు ఆచరించడానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులకు వారు మధ్యాహ్నం వరకు భోజన ఏర్పాట్లు చేశారు. దాదాపు 3000 మంది భక్త జనానికి నాయకులు ఆకుకూర నాగరాజు, వార్డు సభ్యురాలు వనజ దగ్గరుండి భోజనం వడ్డించారు. ఏటి గంగమ్మ తిరునాళ్లకు జిల్లా నలమూలల నుంచి తరలివచ్చిన భక్తులకు ఉచితంగా భోజనం ఏర్పాట్లు చేయడం అభినందనీయమని భక్తులు కొనియాడారు. ప్రతి ఏడాది తిరునాళ్ల ను పురస్కరించుకొని ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి, యువనేత వై. భీమిరెడ్డికి ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కొనసాగించడం గొప్ప విషయంగా భావించి, వారికి ఏటి గంగమ్మ అమ్మవారు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, వారు రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైకాపా శ్రేణులు బన్నెల ఈరన్న, రమేష్, నెట్టికల్లు, ముష్టూర్ రాము, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.